ప్రజాశక్తి

బుధవారం 3 సెప్టెంబర్ 2025 | 8 పేజీలు

ఎన్టీఆర్ | కృష్ణా

యూరియా కోసం తప్పని అవస్థలు

యూరియా కోసం రైతులు ఇంకా అవస్థలు పడుతూనే ఉన్నారు. అరకొరగా సరఫరా అవుతున్న యూరియా సగం మందికి పైగా అందకపోవడంతో రైతులు ఆగ్రహిస్తున్నారు. ఈ నేపథ్యంలో కృష్ణాజిల్లా గన్నవరం మండలం వీరపనేనిగూడెం, మండల కేంద్రాలైన ఉంగుటూరు, బంటుమిల్లి, ఎన్టీఆర్ జిల్లా విస్సన్నపేటలో రైతులు మంగళవారం ఆందోళనలు నిర్వహించారు. ఉంగుటూరు గ్రోమోర్ ఎరువుల దుకాణానికి యూరియా వచ్చిందని తెలుసుకున్న రైతులు ఉదయం ఏడు గంటల నుండి బారులు తీరారు. అయితే సగానికి పైగా రైతులు యూరియా దొరక్క నిరాశ చెంది అధికారులతో వాదనకు దిగారు. గన్నవరం మండలం వీరపనేనిగూడెం పిఎసిఎస్ వద్దకు వందల సంఖ్యలో రైతులు యూరియా కోసం ఎగబడడంతో తోపులాట జరిగింది. తెల్లవారుజామున 4 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు రైతులు లైన్లో నిలబడ్డా సుమారు 200 మందికి యూరియా అందలేదు. అలాగే రైతులకు సరిపడా యూరియా, పొటాష్ ఎరువులను అందించాలని, ఆక్వా రైతుల రొయ్యలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కొనుగోలు చేయించి ఆదుకోవాలని కోరుతూ బంటుమిల్లిలో రైతులు ధర్నా నిర్వహించారు. యూరియా, కాంప్లెక్స్ ఎరువులు సరఫరా చేయాలని ఎన్టీఆర్ జిల్లా విస్సన్నపేటలోని వ్యవసాయ శాఖ కార్యాలయం ఎదుట రైతులు ధర్నా నిర్వహించారు. సకాలంలో యూరియా సరఫరా చేయాలని విజయవాడ రూరల్ మండలం నున్న గ్రామంలోని సొసైటీ అధికారులను ఏపి రైతు సంఘం నాయకులు కలిసి విన్నవించారు.

- తెల్లవారుజాము నుండే క్యూలైన్లో రైతులు
- అందరికీ అందకపోవడంతో ఆగ్రహం
- సొసైటీల వద్ద ఆందోళనలు

ప్రజాశక్తి - గన్నవరం, ఉంగుటూరు, బంటుమిల్లి, విస్సన్నపేట, విజయవాడ రూరల్ : యూరియా కోసం రైతులు ఇంకా అవస్థలు పడుతూనే ఉన్నారు. అరకొరగా సరఫరా అవుతున్న యూరియా సగం మందికి పైగా అందకపోవడంతో రైతులు ఆగ్రహిస్తున్నారు. కృష్ణాజిల్లా గన్నవరం మండలం వీరపనేనిగూడెం, మండల కేంద్రాలైన ఉంగుటూరు, బంటుమిల్లి, ఎన్టీఆర్ జిల్లా విస్సన్నపేటలో రైతులు మంగళవారం ఆందోళనలు నిర్వహించారు. కృష్ణాజిల్లాలో వచ్చిన యూరియా కోసం గంటల తరబడి రైతులు క్యూలో నిలుచున్నా అందరికీ సరఫరా చేయకపోవడంతో అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కృష్ణాజిల్లా ఉంగుటూరు గ్రోమోర్ ఎరువుల దుకాణంలో తహసీల్దార్ జె.విమలాకుమారి, వ్యవసాయ శాఖాధికారి గద్దే రమేష్ ఆధ్వర్యాన యూరియాను విక్రయించారు. విషయం తెలుసుకున్న రైతులు వందల సంఖ్యలో ఉదయం ఏడు గంటల నుండి బారులు తీరారు. 450 బస్తాల యూరియాను మండల కేంద్రంలోని గ్రోమోర్ దుకాణంలో నిల్వ చేసి ఆధార్ కార్డు ఆధారంగా బస్తా రూ.267 చొప్పున ఒక్కో రైతుకు రెండు బస్తాల చొప్పున విక్రయించారు. అయితే వచ్చిన రైతుల్లో సగానికి పైగా రైతులు యూరియా దొరక్క నిరాశ చెంది అధికారులతో వాదనకు దిగారు. ఎస్ఐ యు.గోవింద్ బందోబస్తు నిర్వహించాల్సి వచ్చింది. కౌలు రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు టివి లక్ష్మణస్వామి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం సబ్సిడీ నుంచి తప్పుకోవాలనే దురుద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి తీసుకొచ్చి నానో యూరియాని రైతులకు అంటగట్టేందుకు ప్రయత్నిస్తోందన్నారు. కావాలనే యూరియా కొరత సృష్టిస్తోందన్నారు. అక్కడ తనిఖీ కోసం వచ్చిన విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ డిఎస్పీ బంగారురాజు... భూమి ఆధారంగా కుటుంబంలో ఒకరికి మాత్రమే యూరియా సరఫరా చేయాలని అనడంతో కౌలు రైతు అజ్మీరా వెంకటేశ్వరరావు జోక్యం చేసుకుని మండలంలో నూటికి 90 శాతం మంది కౌలు రైతులు ఉన్నారని, వారికి ఆధార్ కార్డు తప్ప మరే విధమైన గుర్తింపు ఉండటంలేదని అన్నారు. యూరియా అందని రైతులు ఆందోళన చెందవద్దని, నాలుగైదు రోజుల్లో మండలంలోని ప్రతి పిఎసిఎస్‌కి యూరియా స్టాక్ వస్తుందని ఎఒ రమేష్ చెప్పారు. మండలంలో ఈ ఏడాది 26,500 ఎకరాల్లో (మిగతా 7లో)

గన్నవరం మండలం వీరపనేనిగూడెం పిఎసిఎస్ వద్ద బారులుతీరిన రైతులు

'హింసారహిత సమాజం - పర్యావరణ పరిరక్షణ'పై

18, 19 తేదీల్లో దసరా సాంస్కృతికోత్సవాలు

విజయవాడ : దసరా పండుగ సందర్భంగా ఈనెల 18, 19 తేదీల్లో విజయవాడలో "హింసారహిత సమాజం పర్యావరణ పరిరక్షణ' అనే థీమ్‌తో దసరా సాంస్కృతిక ఉత్సవాలు నిర్వహించనున్నట్లు నిర్వహణ కమిటీ బాధ్యులు వెల్లడించారు. విజయవాడ బాలోత్సవ భవన్‌లో మంగళవారం దసరా సాంస్కృతిక ఉత్సవాల పోస్టర్ ఆవిష్కరణ జరిగింది. ఈసందర్భంగా నిర్వహణా కమిటీ బాధ్యులు మీడియాతో మాట్లాడుతూ 18న మొగల్రాజపురంలోని పీబీ సిద్ధార్థ ఆడిటోరియంలో కోలాటాలు, వీధి నాటికలు, ఫ్లాష్ మాబ్, డప్పుల నత్యాలు జరుగుతాయని, 19న ఎంబివికె ఆడిటోరియంలో శాస్త్రీయ, జానపద ఇతర నృత్యాలు, రీల్స్, ఒక్క నిమిషం మోటివేషన్ స్పీచ్, అభ్యుదయ, దేశభక్తి జానపద గీతాల పోటీలు ఉంటాయని తెలిపారు. ప్రజాపాటకు నత్య నీరాజనం, నవదుర్గలు, బొమ్మల కొలువు, దాండియా తదితర రూపకాలు ప్రదర్శింపబడతాయని పేర్కొన్నారు. ఈకళాశాలల విద్యార్థులు, యువతీ యువకులు, స్త్రీ పురుషులు 16 సంవత్సరాల పైబడినవారు పాల్గొనాలని సూచించారు. ప్రజా సంస్కతిని ముందుకు తీసుకొచ్చేందుకు నగరంలోని పలు అభ్యుదయ సంఘాలు, కళాశాలలతో కలిపి ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సాంస్కతిక ఉత్సవాల్లో పోటీల్లో థీమ్‌కు అనుగుణంగా, అసభ్య, అశ్లీలత తావులేకుండా శాస్త్రీయ జానపద, వెస్ట్రన్ నత్యాలలోనూ, అభ్యుదయ దేశభక్తి జానపద గీతాలలోనూ పాల్గొనాలని, లఘునాటిక, వీధినాటిక, రీల్స్, ఫ్లాష్ మాబ్ పోటీల్లో సామాజిక అంశాలను జోడించాలని సూచించారు. పోటీల్లో పాల్గొనే వారు ఈనెల 10వ తేదీలోపు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని కోరారు. పోస్టర్ ఆవిష్కరణలో ఎంబివికె, సేఫ్, తరుణీతరంగాలు, భారత మహిళా మండలి, జన శిక్షణా సంస్థాన్, ఫోరంఫర్ ఆరిస్ట్స (మహిళ), స్పహాప్తి ఆర్గనైజేషన్, ఇన్నర్వల్ (మిట్టాన్), వన్ ఎర్త్-వన్ లైఫ్, ఇన్నర్ వీల్ సన్ షైన్, నిర్భయ మహిళా మండలి బాధ్యులు (మిగతా 2లో)

దసరా సాంస్కృతిక ఉత్సవాల పోస్టర్ ఆవిష్కరణలో నిర్వహణా కమిటీ బాధ్యులు, వివిధ సంఘాలు, కళాశాలల ప్రతినిధులు

గుండాబత్తుల స్ఫూర్తితో

ప్రజాస్వామ్య హక్కులను కాపాడుకుందాం

ఐసిఇయు మచిలీపట్నం డివిజన్ ప్రధాన కార్యదర్శి జి.కిషోర్‌కుమార్

ప్రజాశక్తి - బంటుమిల్లి : ప్రజాస్వామిక హక్కులు, ఉన్నత విలువలతో జీవించిన నిస్వార్థపరుడు మాజీ ఎమ్మెల్యే గుండాబత్తుల ఆంజనేయులు అని ఇన్స్యూరెన్స్ కార్పొరేషన్ ఎంప్లాయీస్ యూనియన్ (ఐసిఇయు) మచిలీపట్నం డివిజన్ ప్రధాన కార్యదర్శి జి.కిషోర్‌కుమార్ కొనియాడారు. గుండాబత్తుల ఆంజనేయులు స్ఫూర్తితో ప్రజాస్వామిక విలువలను, హక్కులను కాపాడుకుందామని అన్నారు. కృష్ణాజిల్లా బంటుమిల్లిలోని గుండాబత్తుని ఆంజనేయులు భవన్‌లో మంగళవారం ఆయన 35వ వర్ధంతి కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా "ప్రజాస్వామ్యంలో ఓట్లు – ఎన్నికల ప్రాధాన్యత' అంశంపై గుండాబత్తుల స్మారకోపన్యాసం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో కిషోర్ కుమార్ మాట్లాడుతూ దేశంలో అందరికీ సమానంగా ఓటు హక్కు ఉందని, అయితే రానురాను ఎన్నికల వ్యవస్థ బలహీనపడుతోందని అన్నారు. దీని పర్యవసానంగానే గత కొంతకాలంగా రాజకీయాల్లో విలువలు పతనమై ప్రజాస్వామ్యం ధనస్వామ్యంగా మారి ఎన్నికల్లో నగదు పంపిణీ పెరిగిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్ఐఆర్ పేరుతో బీహార్‌లో 60 లక్షల ఓట్ల తొలగించడం దేశవ్యాప్తంగా వివాదంగా మారిందని గుర్తుచేశారు. అక్కడ ఎన్నికలను ప్రభావితం చేసేందుకు రాజకీయ కారణాలతో ఓట్లు తొలగింపు జరిగిందనే ఆరోపణలు వస్తున్నాయన్నారు. ఓటరు నమోదుకు, గుర్తింపుకు ఆధార్‌ను ప్రామాణికంగా తీసుకోకపోవడం ఆందోళన కలిగిస్తోందన్నారు. ఈపరిస్థితుల్లో ఓటరు జాబితా సవరణ సందర్భాల్లో ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండి ఓటు హక్కును కాపాడుకోవాల్సి ఉందన్నారు. తొలుత గుండాబత్తుల చిత్రపటానికి పలువురు నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. సిపిఎం సీనియర్ నాయకులు గౌరిశెట్టి ఆంజనేయులు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి మాజేటి శివశ్రీనివాసరావు, నాయకులు లంకదాసుల అజయ్‌ఘోష్, బొడ్డు నాగరాజు, నాగిశెట్టి కృష్ణ, లంకదాసుల సుజాత తదితరులు పాల్గొన్నారు.

స్మారకోపన్యాసంలో మాట్లాడుతున్న ఐసిఇయు మచిలీపట్నం డివిజన్ ప్రధాన కార్యదర్శి జి.కిషోర్‌కుమార్

త్వరలో విజయవాడ ఉత్సవ్

మంత్రి సత్యకుమార్ యాదవ్, ఎంపి కేశినేని శివనాథ్

ప్రజాశక్తి - విజయవాడ : రాష్ట్ర రాజధాని అమరావతి పేరు ప్రతిష్టలు పెంపొందించేలా సమష్టి కషితో విజయవాడ ఉత్సవ్ నిర్వహించనున్నట్లు వైద్య ఆరోగ్య శాఖ మంత్రి, ఎన్టీఆర్ జిల్లా ఇన్చార్జి మంత్రి సత్యకుమార్ యాదవ్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్‌లోని ఏపీఎస్ రెడ్డి వీసీ హాల్‌లో విజయవాడ ఉత్సవ్‌పై జరిగిన సమావేశంలో మంత్రి సత్యకుమార్ యాదవ్, విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ కె.పట్టాభిరామ్, కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ, పోలీసు కమిషనర్ ఎస్వీ రాజశేఖరబాబు, జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ, విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్ఎం, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సత్యకుమార్ మాట్లాడుతూ దసరా ఉత్సవాల సమయంలోనే నగర ఆధ్యాత్మిక, సాంస్కృతిక, పర్యాటక సౌరభాలను రాష్ట్ర, జాతీయ స్థాయిల్లో వెదజల్లేలా విజయవాడ ఉత్సవ్ నిర్వహిస్తామని చెప్పారు. ఈ ఉత్సవాల ద్వారా సాంస్కృతిక సంప్రదాయాల వారసత్వ సంపదను భావితరాలకు అందించేందుకు వీలుంటుందన్నారు. ఎంపీ కేశినేని శివనాథ్ మాట్లాడుతూ మైసూరు ఉత్సవాల తరహాలో విజయవాడ ఉత్సవ్ జరగనుందన్నారు. కలెక్టర్ డాక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ ఉత్సవాల విజయవంతానికి సమన్వయ కమిటీని ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. తుమ్మలపల్లి కళాక్షేత్రం, పున్నమిఘాట్, గొల్లపూడి ఎగ్జిబిషన్ వేదిక తదితరాల్లో ఇందుకు పటిష్ట ఏర్పాట్లు చేస్తామన్నారు. హోల్డింగ్ ప్రాంతాల ఏర్పాటు, పటిష్ట భద్రత, నగర సుందరీకరణ, తాగునీరు, పారిశుధ్యం, సిసి (మిగతా 2లో)

కార్యక్రమంలో మాట్లాడుతున్న మంత్రి సత్యకుమార్ యాదవ్

త్వరలో విజయవాడ ఉత్సవ్

(మొదటి పేజీ తరువాయి)

కెమెరాలు, డ్రోన్లతో నిఘా, ఫుడ్ కోర్టుల ఏర్పాటు, హెలీ టూరిజం, వాటర్ స్పోర్ట్స్, సంప్రదాయ కళా ప్రదర్శనలు తదితరాలపై సమావేశంలో చర్చించి చేయాల్సిన ఏర్పాట్లపై దిశానిర్దేశం చేశారు. ఈసమావేశంలో ఆంధ్రప్రదేశ్ బిల్డింగ్స్ అండ్ అదర్ కన్‌స్ట్రక్షన్స్ వర్కర్స్ అడ్వయిజరీ కమిటీ ఛైర్మన్ గొట్టుముక్కల రఘురామరాజు, శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థాన ఈవో శీనా నాయక్, డీఆర్వో ఎం.లక్ష్మీనరసింహం, విజయవాడ ఆర్‌డీవో కావూరి చైతన్య తదితరులు పాల్గొన్నారు.

నృత్య ప్రదర్శనలో అన్నపూర్ణకు అవార్డు

ప్రజాశక్తి-గుడివాడ: తమిళనాడులోని అరుణాచలం దేవస్థానంలో నిర్వహించిన నృత్య ప్రదర్శన విద్యావికాస్ 6వ తరగతి విద్యార్థిని నేరేళ్ల గోపిక అన్నపూర్ణ అద్భుతమైన ప్రదర్శనతో నాట్యమయూరి 2025 అవార్డుని సాధించినట్లు పాఠశాల డైరెక్టర్ కొమ్మినేని సాంబశివరావు తెలిపారు. మంగళవారం స్థానిక రాజేంద్రనగర్‌లోని విద్యావికాస్‌లో విద్యార్థి గోపిక అన్నపూర్ణను అభినందించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ సాంబశివరావు మాట్లాడుతూ విద్యావికాస్ విద్యార్థులు అన్ని రంగాలలో ముందంజలో ఉంటారన్నారు. అవార్డు పొందిన గోపిక అన్నపూర్ణకు తల్లిదండ్రులు, చిన్నారులు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం చాట్రగడ్డ నాగమల్లేశ్వరరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పేరుమార్పు / సవరణ

నేను సాతుపతి మోహన్‌రావు, S/o సాతుపతి రాజేష్, నివాసం : డోర్ నెం. 17-15-7, నాడార్ స్ట్రీట్, పెజ్జొనిపేట, విజయవాడ.

ప్రస్తుతం నా యొక్క ఆధార్‌కార్డులో నా పేరు కుంబ ఏసుపాదం S/o కుంబ రాములు అని తప్పుగా నమోదు కాబడినది. ఇప్పుడు నా అసలుపేరును మార్పు చేయుచుండగా **సాతుపతి మోహన్‌రావు S/o సాతుపతి రాజేష్ (Satupati Mohan Rao, S/o Satupati Rajesh)** గా మార్పు చేయటం జరిగినది. కావున నేటి నుండి నా పేరును సాతుపతి మోహన్‌రావు గా పిలువబడును. ఆధార్‌లో మార్పు కొరకు.

ఇంటిపేరు మార్పు

ఎన్టీఆర్ జిల్లా, గంగినేని పాలెం, జి. కొండూరు మండలం రామిశెట్టి రమేష్ (లేటు) రామిశెట్టి సైదమ్మ (లేటు) గార్ల కుమారుడు రామిశెట్టి ఉపేంద్ర ని వారి బావ నందిగామ గ్రామ వాస్తవ్యులు పుప్పాల నరసింహారావు, నాగమణి గార్లు దత్తత తీసుకున్నారు. కావున రామిశెట్టి ఉపేంద్ర ఇంటిపేరును **పుప్పాల ఉపేంద్ర** గా మార్పు చేసుకొనుటకు పత్రిక ప్రకటన ద్వారా తెలియ పర్చటమైనది. కావున యావన్మంది ప్రజలు **పుప్పాల ఉపేంద్ర** గా పిలవగలరని తెలియ చేయడమైనది.

ఇట్లు
పుప్పాల నరసింహారావు, నాగమణి
సెల్. 9486192969

ప్రకటన

నా క్లయింటు గుజ్జర్లమూడి బెంజిమన్ గారి కుమారుడు ఆంద్రియ్య గారి సంజాయిషీ పొంది ఇందుమూలంగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా ది. 29-8-2016వ తేదీన కృష్ణాజిల్లా, బాపులపాడు మండలం, బాపులపాడు గ్రామ కాపురస్తులైన కాకుమాను రాఘవేంద్రరావు గారి ఆస్తిని శ్రీ కానుమోలు స.రి.లో దస్తావేజు నెం. 2530/2016 రుగా తనఖా రిజిష్ట్రీ పొందివున్నారు. అట్టి దస్తావేజును ది.22-8-2025వ తేదీన జిరాక్స్ తీయు నిమిత్తం బాపులపాడు గ్రామంలోని నాఇంటి వద్ద నుండి ఎస్‌బిఐ బ్యాంకు వద్ద గల జిరాక్స్ షాపుకు వస్తుండగా మార్గమధ్యంలో పైన తెలిపిన దస్తావేజు ఒరిజినల్ పోయినది. కావున అట్టి దస్తావేజు ఎవరికైనా దొరికిన యెడల అప్పగించిన వారికి తగిన పారితోషికం ఇవ్వబడును.

ఇట్లు
ఊసా జయప్రసాద్,
అడ్వకేట్ & నోటరీ,
హనుమాన్‌జంక్షన్.
హనుమాన్‌జంక్షన్,
ది.2-9-2025 **సెల్ : 8106787967**

18, 19 తేదీల్లో దసరా సాంస్కృతికోత్సవాలు

(మొదటి పేజీ తరువాయి)

కె.స్వరూపరాణి, ప్రవీణ, సుంకర అనీష్, వి.సత్యవతి, ఎం.శేషారత్నం, ఆర్.ఉషామాధవి, శ్రీలక్ష్మి దేవి, ఎ.సంధ్య, డి.పద్మ, ఇ.లీలాకుమారి, పి.బబితాజైన్, శ్రీకష్ణ సుజాత, పి.రత్నలక్ష్మీ, సిహెచ్.రాధారాణి, వి.ఎస్.కామేశ్వరి, పి.అరుణ, టి.మాధురి, జి.వాణి, ఆర్.శాంతిరెడ్డి పాల్గొన్నారు.

కెన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్

Can Fin Homes Ltd (Sponsor: CANARA BANK) HOME LOANS + DEPOSITS Translating Dreams into Reality

40-5-19/17, 1వ అంతస్తు, సిద్ధార్థ కాలేజ్ బస్టాప్ దగ్గర, మొగల్‌రాజపురం, విజయవాడ, ఏపి-520010. ఫోన్: 0866-2474781. సెల్: 7625079119.
Email: vijaywada@canfinhomes.com. CIN:L85110KA1987LC008699

స్థిరాస్తుల అమ్మకం కొరకు ఈ వేలం ప్రకటన

[Under Proviso to Rule 9(1) of Security Interest (Enforcement) Rules]

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్ 9(1) సదుపాయము క్రింద స్థిరాస్తుల అమ్మకము కొరకు ఈ-వేలం అమ్మకపు ప్రకటన.

ఈ నోటీసు ద్వారా ప్రత్యేకించి ఋణగ్రహీత(లు) మరియు హామీదారు(లు) మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయునది ఏమనగా సెక్యూర్డ్ క్రెడిటార్స్‌కు తనఖా పెట్టిన క్రింద తెలిపిన స్థిరాస్తిని **కెన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్, మొగల్‌రాజపురం, విజయవాడ బ్రాంచి** యొక్క అధీకృత అధికారి భౌతికముగా స్వాధీనము చేసుకొని **ది.20-09-2025** తేదిన **"ఎక్కడ ఎలా ఉన్నదో, ఏది ఎలా ఉన్నదో మరియు ఏదైతే ఎలా ఉన్నదో అది అలానే"** ప్రాతిపదికన అమ్మకం జరుపబడును. కెన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్ వారిచే **ఋణగ్రహీతలు: 1. శ్రీ గణాల శివ కుమార్ (దరఖాస్తుదారు),** 5-6/1-57, కుమ్మరి వీధి, చిట్టినగర్, విజయవాడ, ఆంధ్రప్రదేశ్-520001. **2. శ్రీమతి గణాల లీలా వాణి (సహ-దరఖాస్తుదారు),** 5-6/1-57, కుమ్మరి వీధి, చిట్టినగర్, విజయవాడ, ఆంధ్రప్రదేశ్-520001 వార్లను **ది.02.09.2025** నాటికి **రూ. 43,15,383/-** (అక్షరాలా నలభై మూడు లక్షల పదిహేను వేల మూడు వందల ఎనభై మూడు రూపాయలు మాత్రమే) వసూలు కొరకు, తదుపరి వడ్డీ మరియు ఇతర అన్ని ఛార్జీలతో సహ.

రిజర్వు ధర: రూ.22,00,000/- (అక్షరాలా ఇరవై రెండు లక్షల రూపాయలు మాత్రమే) మరియు **ధరావత్తు సొమ్ము ధర: రూ.2,20,000/-** (అక్షరాలా రెండు లక్షల ఇరవై వేల రూపాయలు మాత్రమే) గా నిర్ణయించడమైనది.

స్థిరాస్తి వివరములు

కృష్ణాజిల్లా, విజయవాడ రూరల్ మండలం, అంబాపురం, ఆర్.ఎస్.నెం.99/5బి, 125.34 చ.గ.లలో 41.66 చ.గ.లు గల అవిభాజ్యపు వాటాలో 1120 చ.అ.ల ప్లింత్ ఏరియా, కామన్ ఏరియా మరియు టూ వీలర్ పార్కింగ్ ఏరియాతో గల మొదటి అంస్తులో గల ఫ్లాట్ ఈ దిగువ హద్దులలో **ఫ్లాట్ హద్దులు: తూర్పు:** మెట్లు, **పడమర:** ఖాళీ స్థలం, **దక్షిణం:** ఖాళీ స్థలం, **ఉత్తరం:** ఖాళీ స్థలం, **స్థలం హద్దులు: తూర్పు:** 33 అడుగుల వెడల్పు రోడ్డు, **పడమర:** మొరాల బాల వెంకట సునీత గారి ఆస్తి, **దక్షిణం:** ఇతరుల ఆస్తి, **ఉత్తరం:** రాయవరపు గణేష్ గారి ఆస్తి. **తెలిసిన ఇతర తనఖాలు: లేవు.**

అమ్మకం యొక్క వివరణాత్మక నియమ నిబంధనలను అధికారిక వెబ్‌సైట్ కెన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్ వద్ద లభించును. **(https:www.canfinhomes.com/searchAuction.aspx)** ను రిఫర్ చేయండి. ఈ-వేలంలో పాల్గొనడానికి లింకు కొరకు **www.bankeauctionwizard.com**

తేది: 02-09-2025 **సం/- అధీకృత అధికారి**
ప్రదేశము: విజయవాడ **కెన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్**

ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్

(ప్రభుత్వ ఆధీనం, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్పాన్సర్ చేసింది)
కంకిపాడు బ్రాంచి

డిమాండ్ నోటీసు

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్సియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 లోని సెక్షన్ 13(2) క్రింద నోటీసు.

విషయం: ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్, కంకిపాడు బ్రాంచి వద్ద మీ దీపం లోన్ అకౌంట్ నెం. 50023210545.

భారత ప్రభుత్వ ఆర్థిక మంత్రిత్వ శాఖ (ఆర్థిక సేవల విభాగం) జారీ చేసిన 07 ఏప్రిల్ 2025 నాటి CG-DL-E-07042025-262329 గెజిట్ నోటిఫికేషన్ S.O. 1625 (E), తేదీ 5 ఏప్రిల్ 2025 ప్రకారం చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంక్, సప్తగిరి గ్రామీణ బ్యాంక్, ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ & ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్‌లు 1 మే 2025 నుండి ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ గా విలీనం చేయబడ్డాయి. పై భారత ప్రభుత్వ నోటిఫికేషన్ ప్రకారం, ఇకపై అన్ని ఉత్తర ప్రత్యుత్తరాలు ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ పేరుతో మాత్రమే జరపాలని మీకు తెలియజేస్తున్నాము.

దిగువ తెలిపిన ఋణగ్రహీత(ల) అభ్యర్థనపై **ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్, కంకిపాడు బ్రాంచి**చే ఋణ సదుపాయం/లు మంజూరు చేయబడినవి. దిగువ షెడ్యూల్‌లో ఇవ్వబడిన సెక్యూర్డ్ ఆస్తులపై బ్యాంక్ పేరున సెక్యూరిటీ ఇంటరెస్ట్ కల్పించడం ద్వారా బ్యాంక్ నుండి ఋణగ్రహీత/లు ఋణ సహాయము వినియోగించుకున్నారు. బ్యాంక్‌కు బకాయి ఉన్న మొత్తం చెల్లించడంలో వీరు విఫలమైనందున సదరు ఖాతా రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మార్గదర్శక సూత్రం ప్రకారం నిరర్ధక ఆస్తిగా వర్గీకరించబడింది.

రూ. 1,79,195/- (అక్షరాలా ఒక లక్ష డెబ్బై తొమ్మిది వేల నూట తొంభై ఐదు రూపాయలు మాత్రమే) **దీపం లోన్ అకౌంట్ నెం. 50023210545** పై చెల్లించవలసిన బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించమని ఋణగ్రహీతలు మరియు హామీదార్లను కోరుతూ **ది.21-08-2025** తేదిన బ్యాంక్ చట్టం క్రింద నోటీసును జారీ చేసింది. ఋణగ్రహీత/హామీదార్లకు పంపిన నోటీసు త్రిప్పి పంపడం వలన/తిరస్కరించడం వలన తిరిగి వచ్చింది.

ఈ నోటీసు తేది నుండి 60 రోజులలోగా చెల్లింపు తేదీ వరకు వడ్డీతో పాటు **ది. 20.08.2025 నాటికి బకాయి రూ. 1,79,195/-** (అక్షరాలా ఒక లక్ష డెబ్బై తొమ్మిది వేల నూట తొంభై ఐదు రూపాయలు మాత్రమే) చెల్లించ వలసిందిగా సెక్షన్ 13(2) క్రింద మిమ్మల్ని కోరడమైనది. లేనట్లయితే దిగువ షెడ్యూల్‌లో ఇవ్వబడిన సెక్యూర్డ్ ఆస్తులపై బ్యాంక్ తమకు గల ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ హక్కులను వినియోగించుకొనుట తప్పనిసరి అవుతుంది. బ్యాంక్‌కు లభించే ఏదేని ఇతర హక్కులకు భంగం కలుగకుండా/ప్రతికూల అభిప్రాయం లేకుండా ఈ నోటీసు ఇవ్వడమైనది.

ఋణగ్రహీతలు/కో-ఆబ్లిగెంట్/ హామీదారులు/తనఖాదారుల పేర్లు: ఋణగ్రహీత: 1. శ్రీ గురువిందుపల్లి పాములు, తండ్రి: రామస్వామి, డి.నెం.11-180, పెనమలూరు, కృష్ణాజిల్లా, పిన్-521139. **కో-ఆబ్లిగెంట్/హామీదారు: 2. శ్రీ గురువిందుపల్లి కుమారి,** భర్త: పాములు, డి.నెం.11-180, పెనమలూరు, కృష్ణాజిల్లా, పిన్-521139 (కో-ఆబ్లిగెంట్). **3. శ్రీ గురువిందుపల్లి ఆనంద్,** తండ్రి: పాములు, డి.నెం.11-180, పెనమలూరు, కృష్ణాజిల్లా, పిన్-521139. (హామీదారు). **తనఖాదారు/లు: 4. శ్రీ గురువిందుపల్లి పాములు,** తండ్రి: రామస్వామి, డి.నెం.11-180, పెనమలూరు, కృష్ణాజిల్లా, పిన్-521139.

ఆస్తి వివరములు

ఆస్తి వివరాలు: 121 చ.గ.ల విస్తీర్ణం గల ఇంటి స్థలం. ప్రదేశం: డోర్.నెం.11-180, పెనమలూరు, కృష్ణాజిల్లా, సర్వే నెంబర్: ఆర్.ఎస్.నెం.199/2, డి.నెం.11-180, విస్తీర్ణం: 121 చ.గ.ల ఇంటి స్థలం, యజమాని పేరు: శ్రీ గురువిందుపల్లి పాములు, **హద్దులు: తూర్పు:** గురువిందుపల్లి రామారావు గారి ఆస్తి, **దక్షిణం:** కూచిపూడి వెంకటేశ్వరరావు గారి ఆస్తి, **పడమర:** పంచాయతీ రోడ్డు, **ఉత్తరం:** పంచాయతీ రోడ్డు.

తేది: 21-08-2025 **అధీకృత అధికారి**
ప్రదేశము: కంకిపాడు **ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్**

వేలంప్రకటన

మహారాజశ్రీ కృష్ణాజిల్లా మచిలీపట్నం సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టులో
E. P. No.5/2022 in O.S.No. 20/2018

Between :
M/S. కెనరా బ్యాంకు మచిలీపట్నం బ్రాంచి, రిప్రెజెంటెడ్ బై ఇట్స్ బ్రాంచి మేనేజర్ ...D.Hr /వాది
మరియు
పుట్టి ధనలక్ష్మి ... J. Dr/ప్రతివాది

పై నెంబర్ డిక్రీ బాకీని రాబట్టుకునే నిమిత్తం J. Dr. యొక్క సంపూర్ణ స్వాధీన హక్కు భుక్తములలోగల యీ దిగువ షెడ్యూలు దాఖలా ఆస్థిని ది. 20.09.2025 న ఉదయం గం. 10.30 ని.ల నుండి పై కోర్టు వారి యెదుట వేలం వేయబడును. కావున పాడుకొనదలచిన వారు సదరు వేలం పాటలో పాల్గొని వేలం షరతులకు లోబడి పాట పాడుకొనవచ్చును.

షెడ్యూలు : కృష్ణా జిల్లా, మచిలీపట్నం సబ్ రిజిస్ట్రారు వారి యిలాకా మచిలీపట్నం ఈస్ట్ పోర్షన్, మున్సిపల్ లిమిట్స్ వెలుపల గల R.S.నెం.632/2 రు కు చెందిన చ.గ. 2.971/2సెంట్ల శేరీ పల్లపు భూమికి హద్దులు. తూర్పు: మట్టిడొంక, దక్షిణం: లోయ అనసూయమ్మ గారి భూమి, పడమర:మురుగు కాలువ, ఉత్తరం:మట్టి డొంక.

D.Hr కిమ్మత్తు :రూ. 10,00,000/-
అమీనా కిమ్మత్తు : రూ.60,00,000/-

గమనిక :E.C.దాఖలా ది. 09.08.2012న రూ. 10,42,000/- విలువ గల ఆస్తిన్నీ దఖలు దస్తా వేజు పుట్టి ధనలక్ష్మీ పేర పుట్టి సత్యనారాయణ వ్రాసి ఇచ్చి యున్నాడు కావున లోబడ నవసరం లేదు.

(శ్రీ కోర్టు వారి యుత్తర్వుల ప్రకారం)
వేలం తేదీ. 20.09.2025

వై.వి.బి.సుబ్రహ్మణ్యేశ్వరరావు
D.Hr తరపున అడ్వకేట్
మచిలీపట్నం.
మచిలీపట్నం,
ది. 01.09.2025

ప్రకటన

ఎన్టీఆర్ జిల్లా, విజయవాడ వాస్తవ్యులు మహమ్మద్ జహరబీ, భర్త మహమ్మద్ నదీమ్ అష్రఫ్ చెందిన ఆధార్ కార్డులో తప్పులు సవరించి నూతన ఆధార్ కార్డు మంజూరు చేయాలని విజయవాడ మండల రెవెన్యూ అధికారికి విజ్ఞప్తి చేస్తున్నారు. జహీరాబీ ఆధార్ నెం.5878 1075 8610. సదరు ఆధార్‌లో నా పేరు కాకుండా నా కూతురు మహమ్మద్ నూరి యాస్మిన్ గా నా ఆధార్ కార్డు లో పేరు నమోదైయున్నది. వాలంటీర్ హౌస్ మ్యాపింగ్ చేసే సమయంలో పేరు నమోదు తప్పుగా నమోదు చేసియున్నారు. నా ఆధార్ కార్డులో నా కూతురు పేరును తొలగించి నా ఆధార్ కార్డు నందు నా పేరు పొందుపరచగలరని మండల రెవెన్యూ అధికారి వారికి మనవి చేసుకుంటున్నారు.

ఇట్లు
మహమ్మద్ జహరబీ, భర్త మహమ్మద్ నదీమ్ అష్రఫ్,
డోర్ నెం.28-69, రామరాజ్య నగర్,
పాత రైల్వే ట్రాక్, సాయిబాబా గుడి రోడ్,
విజయవాడ అర్బన్, పిన్ - 520012,
ఎన్టీఆర్ జిల్లా, ఆంధ్రప్రదేశ్.

ప్రకటన

నా క్లయింటు శ్రీమతి కాకుమాను రాఘవేంద్రరావు (లేటు) గారి భార్య ఉషారాణి, కంకిపాడు మండలం, ఈడుపుగల్లు వాస్తవ్యులు సంజాయిషీ పొంది యావన్మందికి తెలియజేయటం ఏమనగా నా క్లయింటుకు వారి భర్తగారి మరణానంతరం వారసత్వపు హక్కు రీత్యా సంక్రమించిన స్థిరాస్తి బాపులపాడు గ్రామ రీ.సర్వే నెం. 178/3 రులో చ.గ. 119 నివేశన స్థలం లోగడ వారి భర్తగారు చెన్నారెడ్డి రామకృష్ణ ప్రసాద్ గారి వద్ద విక్రయ దస్తావేజు నెం. 815/2013 కానుమోలు స.రి. కార్యాలయంలో రిజిష్ట్రీ పొందివున్నారు. అట్టి దస్తావేజును నా క్లయింటు ది. 28-8-2025వ తేదీన మార్కెట్ విలువ తెలుపు ధృవీకరణ పత్రం కొరకు కానుమోలు సబ్ రిజిస్ట్రారు ఆఫీసుకు వెళుతుండగా హనుమాన్‌జంక్షన్ బస్టాండ్ వద్ద నా దస్తావేజులు వున్న సంచి పోయినది. కావున అట్టి దస్తావేజు ఎవరికైనా దొరికిన యెడల తిరిగి అప్పగించిన వారికి తగిన పారితోషికం ఇవ్వబడును.

ఇట్లు
ఊసా జయప్రసాద్,
అడ్వకేట్ & నోటరీ,
హనుమాన్‌జంక్షన్.
హనుమాన్‌జంక్షన్,
ది.2-9-2025 **సెల్ : 8106787967**

VIJAYAWADA MUNICIPAL CORPORATION (VMC)

'e' PROCUREMENT TENDER NOTICE

'e' Procurement Tender Notice No.EE-23/VMC/VD/2025-26, Dt.02-09-2025

Sl. No	Name of Work	Estimate Amount
	a) Supply and delivery of Bi-Cycles for conducting of fogging Activities in the divisions to the Malaria wing in Vijayawada Municipal Corporation. b) Supply of worker for removing of red clothes and loading and unloading DCM Vehicles for Dasara 2025. c) Engaging of DCM Vehicles for conveyance and collection of removed red cloths for Dasara 2025. d) Engaging of hire tractors with truck including workers for transportation of collected garbage from ghats for dasara festival -2025 from 21-09-2025 to 04-10-2025 e) Supply and delivery of conservancy articles at Durga Malleswara swamy temple for dasra festival sanitation work-2025. f) Supply and delivery of 80 lrs capacity HDPE Dust bins and fluorescent jackets for sanitation at Durga Malleswara swamy temple for dasara festival sanitation work-2025 g) Engaging of dost Autos for transportation of removal red cloths from ghats for Dasara festival - 2025. h) Engaging of 230 Nos of workers for attending Morning shift sanitation work for a period of 14days from 21.09.2025 to 04.10.2025 for Dasara Festival - 2025. i) Engaging of 200 Nos of workers for attending Morning shift sanitation work for a period of 14 days from 21.09.2025 to 04.10.2025 for Dasara festival -2025 j) Engaging of 100 Nos of workers for attending Morning shift sanitation work for a period of 14 days from 21.09.2025 to 04.10.2025 for Dasara festival -2025 k) Engaging of 230 Nos of workers for attending afternoon shift sanitation work for a period of 14 days from 21.09.2025 to 04.10.2025 for Dasara festival -2025 l) Engaging of 200 Nos of workers for attending afternoon shift sanitation work for a period of 14 days from 21.09.2025 to 04.10.2025 for Dasara festival -2025. m) Engaging of 100 Nos of workers for attending afternoon shift sanitation work for a period of 14 days from 21.09.2025 to 04.10.2025 for Dasara festival -2025 n) Engaging of 230 Nos of workers for attending Night shift sanitation work for a period of 14days from 21.09.2025 to 04.10.2025 for Dasara Festival - 2025 o) Engaging of 200 Nos of workers for attending Night shift sanitation work for a period of 14 days from 21.09.2025 to 04.10.2025 for Dasara festival -2025 p) Supply, delivery of spare parts and repair foundry work to the Bob Cat vehicle spares (2nd call)	Rs. 218.07 Lakhs

CONTACT:
Executive Engineer W.D- IV, Jawaharlal Nehru Buildings, Vijayawada - 520 001.
Further details can be seen @ 'e'procurement market place @ www.apeprocurement.gov.in
Download of bid documents starts from : 04-09-2025 at 04.00 PM
Last date/Time for receipt of Tender : 11-09-2025 up to 4.30PM
Last date/Time for receipt of Tender : 07-09-2025 up to 4.30PM

Sd/- EXECUTIVE ENGINEER W.D - IV

కేక్ కట్ చేస్తున్న సుహాసిని, ప్రజాప్రతినిధులు

టిడిపికి హరికృష్ణ సేవలు చిరస్మరణీయం

జయంతి సభలో మంత్రి కొల్లు రవీంద్ర

ప్రజాశక్తి-పామర్రు: మండల పరిధి నిమ్మకూరులో నందమూరి హరికృష్ణ జయంతిని పురస్కరించుకుని మంగళవారం ఉచిత మెగా వైద్య, రక్తదాన శిబిరం నిర్వహించారు. హరికృష్ణ సోదరుడు నందమూరి రామకృష్ణ, కుమార్తె సుహాసిని గ్రామంలో ఉన్న ఎన్టీఆర్ దంపతుల విగ్రహాలకు అక్కడే ఉన్న హరికృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం స్థానిక టిటిడి కళ్యాణ మండపంలో ఎన్టీఆర్ ట్రస్ట్, కొప్పర్ల లక్ష్మి చారిటబుల్ ట్రస్ట్‌ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వైద్య, రక్తదాన శిబిరాలను ప్రారంభించారు. అను, కామినేని, లైన్స్ క్లబ్,లక్ష్మీ, హెచ్ జిసి.హాస్పిటల్స్ సహకారంతో నిర్వహించిన ఈ శిబిరంలో సుమారు 900 మందికి వైద్య పరీక్షలు నిర్వహించగా 300 మంది రక్తదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా అధ్యక్షతన జరిగిన సభలో మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ శ్రీకృష్ణావతారం, సీతారాముల కల్యాణం, సీతయ్య వంటి చిత్రాల్లో హరికృష్ణ నటన తెలుగు ప్రజలను మంత్రముగ్ధులను చేసిందన్నారు. తెరమీద పాత్రలు ఎంత నిజాయితీగా పోషించారో, తెర వెనుక వ్యక్తిత్వంలోనూ అంతే నిజాయితీతో జీవించారని రాజకీయ నాయకునిగా హరికృష్ణ సేవలు సదా స్మరణీయం అన్నారు. నందమూరి తారక రామారావు చేపట్టిన రథయాత్ర మొత్తానికి రథసారధిగా వ్యవహరించిన విధానం నేటి తరాలకు ఆదర్శప్రాయం అన్నారు. పార్టీని కాపాడి, బలోపేతం చేసిన ఘనత హరికృష్ణకే దక్కుతుందన్నారు. నందమూరి సుహాసిని మాట్లాడుతూ టిడిపి మహిళలకు పెద్దపీట వేసిందన్నారు. తన తాత ఎన్టీఆర్ మహిళలకు ఆస్తిలో హక్కు కల్పిస్తే తన తండ్రి హరికృష్ణ మంత్రిగా ఉన్నప్పుడు ఆర్టీసీలో కండక్టర్లుగా మహిళలకు ప్రాధాన్యత ఇచ్చారన్నారు. నేటి టిడిపి ప్రభుత్వంలో తల్లికి వందనం, స్త్రీ శక్తి పథకాలు మహిళలకు అమలవుతున్నాయన్నారు. ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ల నారాయణ మాట్లాడుతూ టిడిపిలో ముఖ్యంగా యువతలో ధైర్యాన్ని నింపి పార్టీకి తోడుగా నిలిచిన వ్యక్తి హరికృష్ణ అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల చైర్మన్ రావి వెంకటేశ్వరరావు, గౌడ కార్పొరేషన్ చైర్మన్ వీరంకి వెంకట గురుమూర్తి, ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు, గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము, కృష్ణా డెల్టా ప్రాజెక్టు కమిటీ వైస్ చైర్మన్ వల్లూరుపల్లి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

అవనిగడ్డ: హరికృష్ణ జయంతి వేడుకలు అవనిగడ్డ టిడిపి కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. హరికష్ణ చిత్రపటానికి ఏఎంసీ చైర్మన్ కొల్లూరు వెంకటేశ్వరరావు పూలదండలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు బండే శ్రీనివాసరావు, బండే రాఘవ, పర్చూరీ దుర్గాప్రసాద్, బచ్చు హనుమాన్, మండలి రామ్మోహన్రావు, అడపా శ్రీనివాసరావు, గుడివాక రామాంజనేయులు పాల్గొన్నారు.

విఎన్ పురం సచివాలయానికి గ్రహణం

ప్రజాశక్తి-గన్నవరం: గన్నవరం మండలం కేసరపల్లి శివారు వి. ఎన్. పురంలోని సచివాలయ నిర్మాణానికి గ్రహణం పట్టింది. ఏడాది కాలంగా నిర్మాణ పనులు ఆగిపోయాయి.

ఈ కాలనీలో 3 వేల జనాభా ఉంటుంది. సచివాలయ సేవలు వారందరికీ అందుబాటులోకి తేవాలని ఉద్దేశంతో వైసీపీ ప్రభుత్వంలో సచివాలయ నిర్మాణానికి 40 లక్షల రూపాయలు నిధులు కేటాయించారు. పనులు ప్రారంభించి 60 శాతం పూర్తి చేశారు. ఇంతలో ఎన్నికలు రావడంతో పనులు నిలిపారు. తర్వాత కూటమి ప్రభుత్వం రావడంతో సచివాలయ పనులు నిలుపుదల చేయాలని ఆదేశించింది. నిధులు కూడా కేటాయింపు జరగలేదు. దీంతో ఏడాది కాలంగా సచివాలయ భవనం అసంపూర్తిగా మిగిలిపోయింది. ఇది పూర్తి కావాలంటే రూ. 15 లక్షలు కావాలని అధికారులు అంటున్నారు. ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో ఈ ప్రభుత్వం అంత బడ్జెట్ కేటాయించడానికి ముందుకు రావడం లేదు. అంతా రాజధాని చుట్టూనే తిరుగుతోందనే వాదన ఉంది. ఎప్పటికీ పనులు ప్రారంభిస్తారో తెలియడం లేదు.

వాచ్‌మన్‌పై లైన్ ఇన్‌స్పెక్టర్ దూషణలు!

ప్రజాశక్తి-ఉయ్యూరు: కరివేపాకు తీసుకురాలేదని కిందిస్థాయి ఉద్యోగిపై ఏపీసీపీడీసీఎల్ పెదఓగిరాల లైన్ ఇన్‌స్పెక్టర్ అసభ్యకర పదజాలంతో దూషించిన ఘటన మంగళవారం సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. పెద ఓగిరాల విద్యుత్ సబ్ స్టేషన్లో వాచ్మెన్గా పనిచేస్తున్న నాగరాజుకు అక్కడ లైన్ ఇన్స్పెక్టర్‌గా పనిచేస్తున్న సత్యనారాయణ ఫోన్చేసి 'నీకేమి చెప్పాను. ఏమిచేశావు' అని అడిగారు. కరివేపాకు తీసుకు రమ్మన్నారు, ఏజీఎల్ బ్రేక్ డౌనై ట్రిప్పు అవుతుందని లైన్‌మేన్ చెబితే వెళ్లాను అని నాగరాజు చెప్పాడు. దీంతో సత్యనారాయణ అగ్గిమీద గుగ్గిలమై మండిపడుతూ తాను చెప్పిన పనిచేయకుండా లైన్మేన్ చెబితే వెళతావా అంటూ అసభ్య పదజాలంతో నాగరాజును దూషించాడు. కింది ఉద్యోగితో ఇంటి పనులు చేయించుకుంటూ చెప్పిన మాట వినలేదని అసభ్య పదజాలతో తిట్టిన ఉద్యోగిపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు. దీనిపై ఉయ్యూరు డివిజన్ ఈఈ కృష్ణనాయక్ స్పందిస్తూ ఈ ఘటనపై విచారించి తగిన చర్యలు తీసుకుంటామన్నారు.

స్వమిత్వతో భూ సమస్యలు పరిష్కారం : కలెక్టర్

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)

స్వమిత్వ సర్వేతో గ్రామాలలోని భూ సమస్యలకు పరిష్కారం లభిస్తుందని, సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగిస్తూ సమిష్టిగా అంకితభావంతో సర్వేను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ రెవిన్యూ అధికారులను ఆదేశించారు. మంగళవారం నగరంలోని రెవిన్యూ కళ్యాణ మండపంలో జిల్లా పంచాయితీ ఆధ్వర్యంలో స్వమిత్వ సర్వేపై రెవెన్యూ అధికారులు, మండల సర్వేయర్లు, సచివాలయ సిబ్బందికి నిర్వహించిన మచిలీపట్నం డివిజన్ స్థాయి శిక్షణా తరగతుల కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, సహాయ కలెక్టర్ ఫర్హీన్ జాహిద్ తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గతంలో బ్రిటిష్ పరిపాలన కాలంలో సాగు చేసే వ్యవసాయ భూములకు తప్ప, ప్రజలు నివాసముండే గ్రామ కంఠాలు లేదా ఆబాది భూములకు సర్వేలు నిర్వహించలేదని, అయితే ప్రస్తుతం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో గ్రామ కంఠాలకు స్వమిత్వ(సర్వే ఆఫ్ విలేజ్ ఆబాది అండ్ మ్యాపింగ్ విత్ ఇంప్రూవ్డ్ టెక్నాలజీ ఇన్ విలేజ్ ఏరియాస్) పేరుతో సర్వే నిర్వహించటం జరుగుతుందన్నారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి స్వమిత్వ సర్వే చేపడుతున్నామని, గ్రామ కంఠాల్లో ఇళ్లు, ఖాళీ స్థలాలకు సరిహద్దులు నిర్ణయించి, ప్రజలకు యాజమాన్య హక్కులు కల్పించడం స్వమిత్వ పథకం ముఖ్య ఉద్దేశం అన్నారు. స్వమిత్వ సర్వే ద్వారా రెవిన్యూ సిబ్బంది తయారు చేసే రికార్డు శాశ్వతమైనదని, భవిష్యత్తు కాలంలో ఎలాంటి భూవివాదాలకు తావుండదని అన్నారు. ఇలాంటి బహత్తర కార్యక్రమాన్ని నిర్వహించే క్రమంలో ఎలాంటి తప్పులు చేయకుండా జాగ్రత్తగా సర్వేను పూర్తి చేయాలని, అందుకు ఈ శిక్షణ తరగతుల ద్వారా సర్వే ప్రక్రియపై పూర్తిస్థాయిలో అవగాహన పొందాలని సూచించారు. సర్వే పురోగతిపై వారంలో కనీసంగా రెండుసార్లు క్షేత్రస్థాయి సిబ్బందితో తప్పనిసరిగా సమావేశాలు నిర్వహించాలని ఎంపీడీవోలకు కలెక్టర్ ఈ సందర్భంగా సూచించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో కన్నమనాయుడు, జిల్లా పంచాయతీ అధికారిణి డాక్టర్ జే అరుణ తదితరులు పాల్గొన్నారు.

పురిటిగడ్డ సొసైటీ ఛైర్మన్‌గా హరనాథ్

ప్రజాశక్తి-చల్లపల్లి: చల్లపల్లి మండలం పురిటిగడ్డ సొసైటీ చైర్‌పర్సన్‌గా పెద్దిబోయిన హరనాథ్ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో సీఈవో కంఠంనేని నాగేశ్వరరావు, నేతలు పరుచూరి సురేష్, కైతేపల్లి శ్రీనివాసరావు, మాతంగి వేణు, రాజులపాటి జగదీష్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ హరనాథ్, పర్సన్ యార్లగడ్డ రమేష్‌బాబులను రైతులు, టీడీపీ నేతలు ఘనంగా సన్మానించారు.

సుబ్రహ్మణ్యేశ్వరస్వామిని దర్శించుకున్న మంత్రి

ప్రజాశక్తి-మోపిదేవి: మోపిదేవి శ్రీవల్లీ దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవస్థానాన్ని రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర మంగళవారం దర్శించుకున్నారు. మంత్రికి ఆలయ సూపరింటెండెంట్ బొప్పన సత్యనారాయణ , ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం ఆలయ ఆవరణలో గల నాగపుట్టలో పాలు పోసి, మొక్కుబడులు చెల్లించుకున్నారు. శ్రీ వల్లీ దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారికి విజయవాడకు చెందిన శాస్త్రి, నీలిమ దంపతులు 630 గ్రాముల వెండి నాగపడగ ఆలయ సూపరింటెండెంట్ బొప్పన సత్యనారాయణకు అందజేశారు. గుడివాడకు చెందిన ప్రవీణ్ 380 గ్రాముల వెండి నాగపడగ ఆలయ అధికారులకు అందజేశారు.

పవన్‌కళ్యాణ్ జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి-చల్లపల్లి: జనసేన పార్టీ అధినేత, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ జన్మదిన వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. చల్లపల్లి మండలం లక్ష్మీపురం గ్రామ పంచాయతీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఎంఎల్‌ఎ మండలి బుద్ధ ప్రసాద్ కేక్ కట్ చేశారు. అనంతరం కంటి పరీక్ష శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కొల్లూరి కోటేశ్వరరావు, ఏఎంసీ ఛైర్మన్ తోట కనకదుర్గ, ఎంపీటీసీ సభ్యులు మాలెంపాటి శ్రీనివాసరావు, ఉప సర్పంచ్ దాసరి సురేష్, పంచాయతీ ఈఓ సీహెచ్. ఉమామహేశ్వరరావు పాల్గొన్నారు. **గన్నవరం:** జనసేన పార్టీ కార్యాలయంలో చిమట రవివర్మ ఆధ్వర్యంలో

చల్లపల్లిలో వైద్య శిబిరాన్ని పరిశీలిస్తున్న మండలి

గన్నవరం నియోజకవర్గ సమయకర్త చలమలశెట్టి రమేష్ అధ్యక్షతన పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో గన్నవరం మండలం ఉపాధ్యక్షుడు పసుమర్తి చంద్రశేఖర్, కోట వెంకట దుర్గాప్రసాద్, ముస్తాబాద్ సొసైటీ డైరెక్టర్ పల్లె కార్తీక్, మండల జనసేనపార్టీ ప్రధాన కార్యదర్శి తనుజ, గన్నవరం సొసైటీ డైరెక్టర్ పేర్ల కిరణ్ కుమార్, రాము పాల్గొన్నారు. **పామర్రు:** జనసేన నియోజకవర్గ ఇన్చార్జ్ తాడిశెట్టి నరేష్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా, జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు బండ్రెడ్డి రామకృష్ణ కేకును కట్ చేశారు. అనంతరం పామర్రు పంచాయతీ వద్ద ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో పాల్గొన్న 60 మంది జనసైనికులను అభినందించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ హాస్పిటల్ లో బాలింతలకు బేబి కిట్స్, పేషెంట్లకు పండ్లును నరేష్ పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో గుంప గంగాధర్ రావు, కోనపురెడ్డి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు. **కంకిపాడు:** తాడిగడప మున్సిపాలిటీ పరిధిలో జనసైనికులు ఏర్పాటు చేసిన రక్తదానం శిబిరాన్ని ఎమ్మెల్యే బోడే ప్రసాద్ ప్రారంభించారు. **నందివాడ:** నందివాడలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. మండలంలోని గ్రామాలలో కేక్ కటింగ్

గన్నవరంలో...

చేశారు. ఈ కార్యక్రమంలో నందివాడ మండల జనసేన అధ్యక్షుడు సువ్వారి తారక రామారావు, కొండపల్లి చంద్రశేఖర్ రెడ్డి, చిదరబోయిన సీతయ్య, కూన వెంకట నాగరాజు పాల్గొన్నారు.

మోపిదేవి: మోపిదేవి శ్రీ సుబ్రహ్మణ్యస్వామి ఆలయంలో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. మోపిదేవి ప్రధాన సెంటర్‌లో కేక్ కటింగ్ చేశారు. ఈ కార్యక్రమంలో మోపిదేవి మండల జనసేన పార్టీ అధ్యక్షులు పూషడపు రత్న గోపాల్, టీడీపీ మండల అధ్యక్షులు నడకుదుటి జనార్దన్, బీజేపీ మండల అధ్యక్షులు సనకా ప్రశాంత్, కూటమి పార్టీల నాయకులు రావి నాగేశ్వరరావు, కామిశెట్టి శ్రీనివాసరావు పాల్గొన్నారు. **అవనిగడ్డ:** వెంకటేశ్వర థియేటర్‌లో చిరంజీవి యువత జిల్లా ప్రధాన కార్యదర్శి అప్పికట్ల తారక మస్తాన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో నియోజకవర్గ యువ నాయకులు మండలి వెంకట్రాం పాల్గొని కేక్ కట్ చేసి

నందివాడలో...

పంచిపెట్టారు. మాజీ సర్పంచ్ కడప శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో మండల వెంకట్రావు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. నాయకులు మండలి దయాకర్ ఆధ్వర్యంలో నిరుపేదలకు వస్త్ర దానం చేశారు. గుడివాక రామాంజనేయులు, భోగిరెడ్డి బాల ఆంజనేయులు తుంగల సీతారామాంజనేయులు భోగిరెడ్డి నరసింహా ఆధ్వర్యంలో 300 మంది మహిళలకు చీరలు పంచిపెట్టారు. **గుడివాడ :** జనసేన ఇన్‌చార్జి బూరగడ్డ శ్రీకాంత్, రాష్ట్ర సెంట్రల్ జోన్ నాయకులు సందు పవన్‌ల ఆధ్వర్యంలో వేర్వేరు చోట్ల రక్తదాన శిబిరం, మెడికల్ క్యాంపులను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాలను ఎమ్మెల్యే వెనిగండ్ల రాము, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరావు, డియస్‌పి ధీరజ్, స్టేడియం కమిటి ఉపాధ్యాక్షులు యలవర్తి శ్రీనివాసరావు ప్రారంభించారు.

వ్యక్తిగత ఆరోగ్యంపై శ్రద్ధ అవసరం

– కెబిఎన్ కళాశాల ప్రిన్సిపాల్ కృష్ణవేణి

ప్రజాశక్తి-విజయవాడ సిటీ

వృత్తి, ఉద్యోగం, కుటుంబం మొదలైన బాధ్యతల ఒత్తిడిలో వ్యక్తిగత ఆరోగ్యాన్ని అశ్రద్ధ చేయడం తగదని, ప్రతి అధ్యాపకుడూ తన ఆరోగ్యాన్ని కాపాడుకోవటం కోసం తగినంత పోషకాహారం తీసుకుని, ఆరోగ్య సూత్రాలు పాటించాలని కెబిఎన్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి.కృష్ణవేణి అన్నారు. లక్ష్మీ ఫౌండేషన్ హాస్పటల్స్ సౌజన్యంతో మంగళవారం కెబిఎన్ కళాశాల ఎన్ఎస్ఎస్, రెడ్ రిబ్బన్ క్లబ్ ఆధ్వర్యాన ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహించారు. కార్యక్రమాన్ని ప్రారంభించిన కృష్ణవేణి మాట్లాడుతూ పోషక విలువలు కలిగిన ఆహారం తీసుకోవాలని, జంక్ ఫుడ్స్‌కు దూరంగా ఉండాలని సూచించారు. హిందూహై స్కూల్స్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డాక్టర్ వి.నారాయణరావు మాట్లాడుతూ ఉద్యోగుల ఆరోగ్య సంరక్షణ కోసం కళాశాల తీసుకుంటున్న చర్యలను వివరించారు. డాక్టర్ అశోక్, డాక్టర్ గురవయ్య వైద్యపరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. వైస్ ప్రిన్సిపాల్స్ ఎం.వేంకటేశ్వరరావు, పిఎల్.రమేష్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ సాంబశివరావు, పాల్గొన్నారు.

సామ్రాజ్యవాద వ్యతిరేక విప్లవ వీరుడు హోచిమిన్ 56వ వర్ధంతి

ప్రజాశక్తి-విజయవాడ సిటీ

ఫ్రెంచ్, జపాన్ వలసవాద వ్యతిరేక ఉద్యమాలకు వ్యతిరేకంగా పోరాడటంతోపాటు అమెరికా సామ్రాజ్యవాదం దోపిడీకి వ్యతిరేకంగా, వియత్నంకు ప్రజాస్వామ్యాన్ని, దేశ ఐక్యతను సోషలిస్టు విప్లవం ద్వారా సాధించిన నాయకులు హోచిమిన్ ప్రపంచ వ్యాప్తంగా సామ్రాజ్యవాద, ప్రపంచీకరణ వ్యతిరేకంగా పోరాడుతున్న ప్రజలకు స్ఫూర్తినిస్తారని సిపిఎం పశ్చిమ నగర కమిటీ కార్యదర్శి బోయి సత్యబాబు అన్నారు. మంగళవారం మల్లికార్జున పేట హోచిమిన్ గ్రంథాలయంలో 56వ వర్ధంతి కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. అమెరికా సామ్రాజ్యవాద శక్తులు.. దేశ ఆర్థిక వ్యవస్థను, దేశ భవిష్యత్తును పెత్తనం చేసే చర్యలను హోచిమిన్ స్ఫూర్తితో సామ్రాజ్యవాదం పెత్తనాన్ని భారతీయులందరు వ్యతిరేకించాలని తెలిపారు. యుద్ధోన్మాదాన్ని, ఉగ్రవాదాన్ని, మతోన్మాదాన్ని ప్రపంచవ్యాప్తంగా మానవాళి వ్యతిరేకిస్తుందని తెలిపారు. సోషలిస్టు రాజ్యంలోనే కష్టజీవులకు భవిష్యత్తు ఉంటుందని తెలిపారు. అందరికీ విద్య,వైద్యం, ఉపాధి, గృహం కనీస సదుపాయాలు వియత్నాంలో, చైనా,ఉత్తరకొరియా వంటి దేశాలలో అమలు చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సిపిఎం నాయకులు వీరయ్య , నగర నాయకులు వి సాంబశివరావు, శ్రీనివాసు, పి బాబురావు. నరసింహారావు, తదితరులు పాల్గొన్నారు

ఘనంగా పవన్ కల్యాణ్ జన్మదిన వేడుకలు

విజయవాడ సిటీ : జనసేన పార్టీ అధ్యక్షులు, డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ జన్మదిన వేడుకలను మంగళవారం ఎన్టీఆర్ జిల్లా వ్యాప్తంగా నిర్వహించారు. విజయవాడ పశ్చిమ నియోజకవర్గం నెహ్రూ బొమ్మ సెంటర్ వద్ద జనసేన పార్టీ కార్పొరేటర్లు మహాదేవు అప్పాజీ రావు, మారుపిళ్ళ రాజేష్, అత్తులూరి పెద్ద బాబు ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. **తిరువూరు :** తిరువూరు మధిర రోడ్డులో వాహన దారులకు సిఐ గిరిబాబు, ఎస్ఐ సత్యనారాయణ చేతుల మీదుగా హెల్మెట్లు అందజేశారు. **నందిగామ :** నందిగామ మండలం అడవిరావులపాడు గ్రామ జనసేన నాయకులు సూర సత్యనారాయణ ఆధ్వర్యంలో తంబళ్ళపల్లి రమాదేవి వృద్ధ ఆశ్రమంలో వద్దులకు నిత్యావసర సరుకులు అందజేశారు.

అధికార యంత్రాంగం కృషి వల్లే నీతి ఆయోగ్ బంగారు పతకాలు

● మంత్రి సత్యకుమార్

ప్రజాశక్తి-విజయవాడ

జిల్లాలోని కేంద్రం ప్రకటించిన ఇబ్రహీంపట్నం, పెనుగంచిప్రోలు ఆకాంక్షిత మండలాలు.. ఆదర్శ మండలాలుగా భారతదేశం ముందు సగర్వంగా నిలవాలని, కలెక్టర్ లక్ష్మీశ నేతృత్వంలోని అధికార యంత్రాంగం కృషివల్లే ఈ రెండు మండలాలకు నీతి ఆయోగ్ బంగారు పతకాలు లభించాయని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి, జిల్లా ఇన్‌ఛార్జ్‌మంత్రి సత్యకుమార్ యాదవ్ అన్నారు. ఈ రెండు మండలాలు ఆరు సూచికల్లో (గర్భిణీల రిజిస్ట్రేషన్ – వైద్య సేవలు, హైపర్ టెన్షన్ స్క్రీనింగ్, డయాబెటిస్ స్క్రీనింగ్, గర్భిణీలకు పోషకాహారం, భూసార పరీక్ష కార్డుల జారీ, స్వయం సహాయక సంఘాల రివాల్వింగ్ ఫండ్) 100 శాతం ఫలితాలు సాధించడంతో నీతి ఆయోగ్ బంగారు పతకాలను ప్రకటించింది. ఈ పతకాలతో పాటు ప్రశంసా పత్రాలను ఈ విజయంలో భాగస్వాములైన అధికారులు, సిబ్బందికి ప్రదానం చేసే సంపూర్ణతా అభియాన్ సమ్మాన్ సమరోహ్ కార్యక్రమం మంగళవారం విజయవాడలోని తుమ్మలపల్లి వారి క్షేత్రయ్య కళాక్షేత్రంలో జరిగింది. ఇన్‌ఛార్జ్ మంత్రి సత్యకుమార్ యాదవ్.. 20 సూత్రాల అమలు కమిటీ ఛైర్మన్ లంకా దినకర్, జిల్లా కలెక్టర్ జి.లక్ష్మీశ తదితరులతో కలిసి ప్రగతిలో భాగస్వాములైన అధికారులు, సిబ్బందికి బంగారు పతకాలు, ప్రశంసా పత్రాలు అందజేశారు. ముఖ్య అతిథులు కలెక్టర్ లక్ష్మీశను ప్రత్యేకంగా సత్కరించి, అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో భాగంగా స్వయం సహాయక సంఘాల మహిళలు ఏర్పాటుచేసిన స్టాళ్లను సందర్శించారు. ఆకాంక్ష హాత్‌లను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ సబ్‌కా సాథ్, సబ్‌కా వికాస్, సబ్‌కా విశ్వాస్.. సబ్‌కా ప్రయాస్ మంత్రంతో ప్రధానమంత్రి దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపేందుకు కృషిచేస్తున్నారని తెలిపారు. ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) మాట్లాడుతూ.. ఎన్టీఆర్ జిల్లా ఎంతో చైతన్యవంతమైన జిల్లా అని.. ఇక్కడి అధికారులు సవాళ్లను ఎదుర్కొంటూ సమన్వయంతో ఎన్నో కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించి జిల్లాకు గుర్తింపు తీసుకొస్తున్నారన్నారు. 20 సూత్రాల అమలు కమిటీ ఛైర్మన్ లంకా దినకర్ మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆకాంక్షిత జిల్లాలు, ఆకాంక్షిత బ్లాకుల కార్యక్రమం విజయవంతమైందనడానికి ఎన్టీఆర్ జిల్లా సాధించిన ఫలితాలే నిదర్శనమని పేర్కొన్నారు.

అనధికార చేపల చెరువులకు వేలం

ప్రజాశక్తి-తిరువూరు

అధికార, ప్రతిపక్ష పార్టీల నాయకులు ఒక్కటయ్యారు. ప్రభుత్వ ఖజానానికి వెళ్లాల్సిన సొమ్ము ఆ పార్టీల నాయకుల జేబుల్లోకి వెళుతోంది. ఈ దోపిడీ తిరువూరు మండలంలోని కోకిలంపాడులో అనధికారికంగా ఇరుపార్టీల నేతలు మంగళవారం రెండు చెరువుల్లో చేపల పెంపకానికి నిర్వహించిన వేలం పాటలో స్పష్టంగా కనిపించింది. గ్రామంలోని తాళ్ళ చెరువులో, కొత్త చెరువులో ఒక ఏడాది కాలానికి చేపలు పెంచుకుని అమ్ముకోడానికి పక్కపక్కనే ఉన్న రైతు సేవా, విలేజ్ హెల్త్ క్లినిక్ సెంటర్ వద్ద ఆయా చెరువుల నీటి సంఘాల అధ్యక్షులు కొంతమంది టిడిపి, వైసీపీ నాయకులతో కలిసి బహిరంగ వేలం పాట నిర్వహించారు. సంబంధిత మత్స్యశాఖ అధికారులు గానీ, మైనర్ ఇరిగేషన్ అధికారులు లేకుండా నిర్వహించిన ఈ వేలం పాటలో తాళ్ళ చెరువును రూ.6.30 లక్షలకు, కొత్త చెరువును రూ.3.30 లక్షలు చొప్పున మెత్తం రూ.9.60 లక్షలకు కొత్తకోకిలంపాడు గ్రామానికి చెందిన కొంతమంది కైవసం చేసుకున్నారు. అధికారులు లేకుండా చేపల పెంపకానికి వేలం నిర్వహించకూడదని నాయకులను విలేకర్లు ప్రశ్నించగా అధికారుల అనుమతి లేకుండా వేలం నిర్వహించటం ఆనవాయితీగా వస్తుందని, వచ్చిన డబ్బులతో దేవాలయానికి కొంత, గ్రామంలో రోడ్డు అభివద్ధికి ఖర్చు చేస్తున్నామని నాయకులు చెప్పటం విశేషం. నిజంగా రోడ్డు అభివృద్ధికి ఖర్చు చేస్తే గత మూడేళ్ల నుంచి కోకిలంపాడు గ్రామ ప్రధాన రహదారి పెద్ద పెద్ద గోతులతో ఎందుకుంటుందని గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు. అధికారులు స్పందించి దోపిడీని అరికట్టాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో అన్నదానం

ప్రజాశక్తి-విజయవాడ

కృష్ణలంక 22వ డివిజన్‌లో డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో వినాయక చవితిని పురస్కరించుకొని భ్రమరాంభపురం మూడు కొట్లు బజార్ సెంటర్(బతారాములు కొట్లు) లో వందలాది మందికి అన్నదానం కార్యక్రమం మంగళవారం జరిగింది. డివైఎఫ్ఐ నాయకులు వాజా శ్రీనివాసరావు,సాయి జగదీష్, త్రిశూల్, భరత్, కృష్ణ, సంతోష్, వేణు, దాసు, వంశి కృష్ణ నేతృత్వంలో ఈ కార్యక్రమం జరిగింది. డివిజన్‌లోని డివైఎఫ్ఐ నాయకులు పాల్గొన్నారు.

మత్తు పదార్థాలతో భవిష్యత్తును నాశనం చేసుకోవద్దు

ఎస్ఐ కరుణ

విజయవాడ : విద్యార్థులు మత్తు పదార్థాలకు బానిసలు కావొద్దని సూర్యారావుపేట పోలీస్ స్టేషన్ ఎస్ఐ కదలి కరుణ తెలిపారు. మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే నష్టాలపై నవజీవన్ బాల భవన్ ఆధ్వర్యంలో దుర్గపురంలోని ఎస్‌టివిఆర్ మున్సిపల్ హైస్కూల్ విద్యార్థులకు అవగాహనా సదస్సును మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సూర్యారావుపేట పోలీస్ స్టేషన్ ఎస్ఐ కదలి కరుణ మాట్లాడుతూ మత్తు పదార్థాలు తీసుకోవడం కేవలం మన భవిష్యత్తును మాత్రమే కాకుండా దేశ భవిష్యత్తును కూడా ప్రమాదంలోకి నెడుతుందన్నారు. మత్తు పదార్థాల వినియోగం వల్ల శారీరక, మానసిక రుగ్మతలు తలెత్తుతాయన్నారు. ఈ కార్యక్రమంలో నవజీవన్ బాల భవన్ నీతోడు మానసిక వికాస కేంద్రం జోనల్ కో ఆర్డినేటర్ కె.ప్రియాంక మాట్లాడుతూ మత్తు పదార్థాలతో బతుకులను దుర్భరం చేసుకోవద్దని విద్యార్థులకు సూచించారు. నీతోడు మానసిక వికాసకేంద్రం జోనల్ కోఆర్డినేటర్ ఎస్ కె నజ్మా, మాట్లాడుతూ.. మాదక ద్రవ్యాలకు అలవాటుపడిన బాలలను, యువతను డీ–ఎడిక్షన్ చికిత్స ద్వారా సాధారణ స్థితికి తీసుకొనిరావచ్చని తెలిపారు. 'నవజీవన్ బాల భవన్ సంస్థ వారు నూజివీడులో బోస్కో డీ–ఎడిక్షన్ సెంటర్ ఏర్పాటు చేసిందని, ఇలాంటి సమస్యలతో యువత "బోస్కో డీ అడిక్షన్ కేంద్రాన్ని"గానీ, ఫోన్ 9490492020 సంప్రదించాలని తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కోటయ్య పాల్గొన్నారు.

ఎల్ఐసి ఏజెంట్లకు క్విజ్ పోటీలు

ప్రజాశక్తి- తిరువూరు

ప్రజల ఆర్థిక భద్రతకు భారతీయ జీవిత బీమా సంస్థ (ఎల్ఐసి) దోహదపడుతుందని రిటైర్డ్ ఉపాధ్యాయులు రాచబంటి వెంకటేశ్వరరావు, ఎల్ఐసి మేనేజర్ ఎం రమేష్ పేర్కొన్నారు. ఎల్ఐసి 69వ వార్షికోత్సవ వేడుకలు తిరువూరు శాటిలైట్ కార్యాలయంలో సోమవారం నుండి ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా మంగళవారం జీవిత బీమా సంస్థ – బీమా పాలసీల ఆవశ్యకతపై జీవిత బీమా ఏజెంట్లకు క్విజ్ పోటీలు, పాఠశాల పిల్లలకు వ్యాస రచన, వక్తృత్వ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్యాలయం ఏఓ ఎం.వెంకటేశ్వరరావు, ఏఏఓ శివ రామకృష్ణ, సిబ్బంది శ్రీను, గోపి, ఏజెంట్లు, డెవలప్మెంట్ అధికారులు, పాల్గొన్నారు.

ఎరువుల అమ్మకాలపై డీలర్లకు అవగాహన

ప్రజాశక్తి-విస్సన్నపేట

ఎరువుల నిర్దేశితాలపై వ్యవసాయ పరపతి సంఘాలకు, ఎరువుల డీలర్లకు విస్సన్నపేట మండల వ్యవసాయ అధికారి డి శ్రీనివాసరావు మంగళవారం స్థానిక వ్యవసాయ కార్యాలయంలో అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డీలర్లు ఎరువుల అమ్మకాలు పిఓఎస్ యంత్రం ద్వారా మాత్రమే నిర్వహించాలని రైతులకు అవసరమైన ఎరువులు మాత్రమే ఇవ్వాలని, అంతేగాని ఇతర పురుగు మందుల గ్రోత్ హార్మోన్స్‌తో కలిపి అమ్మరాదని, ఎరువులను బ్లాక్ మార్కెట్లో విక్రయించరాదని తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సెక్రటరీలు కలగర పిఏసిఎస్ అధ్యక్షులు నరసింహ రెడ్డి పాల్గొన్నారు.

ఆహ్లాదకర వాతావరణంలో టీచర్స్ డే పోటీలు

ప్రజాశక్తి-విజయవాడ సిటీ

ఎస్.కె పివివి హిందూ హైస్కూల్, ఎంఎస్ఆర్ హైస్కూల్, చిట్టూరి హైస్కూల్, కేబీఎన్ కళాశాల, పిఎస్ సిఎంఆర్ కళాశాల, ఎస్.ఆర్.వి బిఈడి కళాశాలలో విధులు నిర్వహిస్తున్న సుమారు 800 మంది ఉపాధ్యాయులకు వివిధ అంశాలపై పాలకవర్గ సభ్యులు ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా మంగళవారం కేబీఎన్ కళాశాలలో ఆహ్లాదకర వాతావరణంలో పోటీలు నిర్వహించారు. ఇందులో భాగంగా నాటక ప్రదర్శన, కరాటే, విజ్ఞాన అంత్యాక్షరి, ఫన్ విత్ టీచింగ్, ట్రెజర్ హంట్, సినిమా గీతాల పేరడీ సాంగ్స్, వివిధ రకాల అంశాలలో పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హిందూ హైస్కూల్స్ జనరల్ సెక్రటరీ గోపిశెట్టి మల్లయ్య, ప్రెసిడెంట్ టి శేషయ్య, ట్రెజరర్ బాబా విజయ్ కుమార్, కేబీఎన్ కాలేజీ సెక్రటరీ డాక్టర్ టి శ్రీనివాస్, ఇంజనీరింగ్ కాలేజీ సెక్రటరీ అమర్ సుధీర్, బీఈడీ కాలేజీ సెక్రటరీ మాజేటి సతీష్, హిందూ హైస్కూల్ కార్యదర్శి కె.ఎల్.వి మోహనరావు, ఎంఎస్ఆర్ హైస్కూల్ కార్యదర్శి జి. రామారావు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి కోసం ఆటో కార్మికుల నిరసన

చల్లపల్లిలో...

ప్రజాశక్తి-చల్లపల్లి: ఆటో కార్మికులకు ఉపాధి కల్పించాలని కోరుతూ కృష్ణాజిల్లా ఆటో వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక బస్టాండ్ నుండి తాసిల్దార్ కార్యాలయం వరకు ప్రదర్శన నిర్వహించారు. ప్రధాన సెంటర్లో మానవహారంగా ఏర్పడి నిరసన వ్యక్తం చేశారు. అనంతరం వినతి పత్రాన్ని డిప్యూటీ తాసిల్దార్ శ్రీలతకు అందజేశారు. ఈ సందర్భంగా కృష్ణాజిల్లా ఆటో వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి మత్రాపు పోలినాయుడు మాట్లాడుతూ రవాణా రంగంలో పనిచేస్తున్న కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శ్రీ శక్తి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు ఏర్పాటు చేయటంతో ఆటో కార్మికులు ఆకలితో అలమటిస్తూ రోడ్లెక్కే పరిస్థితి నేడు రాష్ట్రంలో నెలకొందన్నారు. రాష్ట్రంలో ఉత్తమ చదువులు చదువుకున్న యువత ఉద్యోగం లేని నిరుద్యోగులు ఆటో రంగంపై ఆకర్షితులై జీవనం కొనసాగిస్తున్నారని అన్నారు. ఎన్ని ప్రభుత్వాలు మారినా ఎన్ని సంక్షేమ పథకాలు అమలుపరిచిన రవాణా రంగంలోని ఏ ఒక్క కార్మికులకు కూడా సంక్షేమ పథకాలు అమలకు నోచుకోలేదని లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఉచిత బస్సు పథకం వల్ల జీవనోపాధి కోల్పోయిన అర్హులైన కార్మికులకు న్యాయం చేయాలని, 25 వేల రూపాయల ఆర్థిక సహాయం అందించాలని డిమాండ్ చేశారు. రవాణా రంగంలో ప్రమాదకరమైన జీవో 21 రద్దు చేయాలని కోరారు. తమిళనాడు కేరళ కర్ణాటక రాష్ట్రాలలో ఆటో కార్మికులకు నమోదు చేస్తున్న విధంగానే మన రాష్ట్రంలో క కూడా అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ మహమ్మద్ కరిముల్లా, ఆల్ ఇండియా రోడ్ ట్రాన్స్పోర్ట్ జిల్లా నాయకులు నర్రా సురేంద్ర, చల్లపల్లి మండలం ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు రావుల దావీదు, రత్నగిరి, ధోనే వెంకటేశ్వరరావు, కృష్ణప్రసాద్, మొవ్వ వాసుదేవరావు, షేక్ కరీముల్లా (భాషి) తదితర ఆటో కార్మికులు పాల్గొన్నారు.

హనుమాన్ జంక్షన్ (గన్నవరం): శ్రీ శక్తి పథకం వల్ల ఉపాధి నష్టపోయిన ఆటో కార్మికులను ఆదుకోవాలని మంగళవారం హనుమాన్ జంక్షన్ నాలుగు రోడ్ల స్టాండ్లు ఆటో కార్మికులు ప్రదర్శన చేశారు. ఎమ్మార్వో ఆఫీస్ వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు మండల కన్వీనర్ నల్లి ఆంజనేయులు మాట్లాడుతూ ఎన్నికల ముందు కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలు ఆటో కార్మికులకు 21వ జీవో నెంబర్ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. సంవత్సరానికి 25 వేల రూపాయలు ఆటో కార్మికులకు జమ చేయాలని, సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి ప్రభుత్వం ఉపాధి చూపించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గణేష్, చిరంజీవి, పండు, నాగరాజు, పూర్ణ, మల్లవల్లి వేలేరు, గన్నవరం స్టాండ్‌లోని ఆటో కార్మికులు పాల్గొన్నారు.

హనుమాన్‌జంక్షన్‌లో...

కెడిసిసి బ్యాంకు మేనేజర్‌కు సత్కారం

ప్రజాశక్తి-కోడూరు: మండలంలో నూతనంగా ఎన్నికైన విశ్వనాథపల్లి, సాలెంపాలెం, ఉల్లిపాలెం పిఎసిఎస్ అధ్యక్షులు తోట సాంబశివరావు, కొప్పనాతి సత్యనారాయణ, బొలిశెట్టి విటల్‌రావులు మంగళవారం కోడూరు కేడీసీసీ బ్యాంక్ చీఫ్ మేనేజర్ ఎం.వెంకటేశ్వర్లు, సూపర్వైజర్ పూర్ణచంద్రరావులను టిడిపి మండల అధ్యక్షులు మాజీ జడ్పిటిసి సభ్యులు బండే శ్రీనివాసరావు ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మహమ్మద్ ఇమ్రాన్, వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

తెలుగు భాషా 'కోవెల' ప్రారంభం

ప్రజాశక్తి-చల్లపల్లి: స్థానిక విద్య అకాడమీలో తెలుగు అభివృద్ధి కోసం ఏర్పాటు చేసిన విజయ కోవెల (తెలుగు ల్యాబ్) ప్రత్యేక తరగతి గదిని మంగళవారం ఏపీ అసెంబ్లీ ఎథిక్స్ కమిటీ చైర్మన్, అవనిగడ్డ శాసనసభ్యులు మండలి బుద్ధ ప్రసాద్ ప్రారంభించారు. తెలుగు తల్లి, గిడుగు రామమూర్తి, మండలి వెంకటకృష్ణారావు చిత్రపటాలకు పూలమాలవేసి నివాళులర్పించారు. ప్రిన్సిపాల్ నాగళ్ల భీమారావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో విజయ అకాడమీ చైర్మన్ గొట్టిపాటి రంగనాథ్ బాబు, డి జవహర్‌బాబు పాల్గొన్నారు.

రైలు గేటు వద్ద ప్రయాణీకుల అవస్థలు

ప్రజాశక్తి - గుడివాడ : గుడివాడ భీమవరం రైల్వేగేటు చెంత నిత్యం ట్రాఫిక్ ఇబ్బందులు ఎదురవుతున్నాయి. మంగళవారం సాయంత్రం గేటు విరిగి పడిపోవడంతో రాకపోకలకు వాహనదారులు రెండు గంటల పాటు అవస్థలు పడ్డారు. ట్రాఫిక్‌లో వాహనదారులు, స్కూలు, కాలేజీలు నుండి ఇంటికి వెళ్ళే సమయంలో విద్యార్థులు పలు ఇబ్బందులకు గురయ్యారు. రెండు గంటలపాటు పూర్తిగా ట్రాఫిక్ స్తంభించిపోవడం వల్ల ప్రయాణీకుల అవస్థలు అంతా ఇంతా కాదు. విరిగిపోయిన రైల్వే గేటును విడగొట్టడానికి రైల్వే అధికారులు పలు ఇబ్బందులకు గురయ్యారు. ఇక్కడ ట్రాఫిక్ ఎక్కువగా ఉండటంతో పోలీసులు ట్రాఫిక్‌ను కంట్రోల్ చేయసాగారు. ఈ దారిలో ఫ్లైవోర్ నిర్మాణ పనులు కొనసాగడంతో ట్రాఫిక్ మరింత ఎక్కువై ప్రజలు ఇబ్బందులు పడాల్సి వచ్చింది. రెండు గంటల తరువాత విరిగిన గేటును తొలగించడంతో ప్రయాణీకులు ఊపిరి పీల్చుకున్నారు.

ద్వాక్రా మహిళలకు చెక్కులు పంపిణీ

ప్రజాశక్తి-ఉంగుటూరు: మహిళలకు ఆర్థిక భరోసా కల్పించడమే ప్రభుత్వం లక్ష్యం అని కెనరా బ్యాంక్ హెడ్ ఆఫీస్ బెంగళూరు జనరల్ మేనేజర్ టివికె మోహన్ అన్నారు. మండల కేంద్రంలోని వ్యవసాయ శాఖ కార్యాలయ ఆవరణలో మంగళవారం ద్వాక్రా మహిళలకు చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మోహన్ మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లోనూ అభివృద్ధి చెందాలని ప్రభుత్వం వివిధ రకాల పథకాల ద్వారా ఋణాలను అందిస్తుందని దీనిని అందరూ సద్వినియోగ పరుచుకోవాలని సూచించారు. తీసుకున్న ఋణాలు సకాలంలో చెల్లించి మరలా తిరిగి ఋణం పొందవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో కెనరా బ్యాంకు రీజనల్ మేనేజర్ విజయవాడ అనంత రత్నాకర్, ఎల్‌డి ఎం రవీంద్ర రెడ్డి, ఉంగుటూరు బ్రాంచ్ మేనేజర్ ఉన్నం కిరణ్ పాల్గొన్నారు.

బాధితునికి కృత్రిమ కాలు అందజేత

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్: గరాలదిబ్బ గ్రామంలో నివసించే అంద్రాజు ఏసుబాబు వెల్డింగ్ పని చేస్తుండగా జరిగిన ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డాడు. ప్రమాదంలో అతనికి కుడి చేయి, కుడికాలు తొలగించబడ్డాయి. ఇంటి యజమాని మంచం పట్టడంతో భార్య, ఇద్దరు పిల్లలు దిక్కుతోచని పరిస్థితుల్లో తీవ్ర ఇబ్బందులు పడుతుండడంతో గ్రామ పెద్ద నాని ఈ సమస్యను ప్రముఖ స్వచ్ఛంద సంస్థ మైత్రి ఫౌండేషన్ దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన ఫౌండేషన్ బృందం సోషల్ మీడియా ద్వారా విరాళాలు సేకరించారు. ఎన్‌ఆర్‌ఐ చలమలశెట్టి బాలాజీ కృత్రిమ కాలు నిమిత్తం రూ.90 వేలు సాయం చేశారు. పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా మంగళవారం జనసేన పార్టీ ఆఫీసులో ఇంచార్జి బండి రామకృష్ణ చేతుల మీదగా బాధితునికి కృత్రిమ కాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు బాసావాసు, వెంకట్రావు, మాదివాడ రాము, పినిశెట్టి ఛాయాదేవి, మోకా చిరంజీవి, కుమారి పాల్గొన్నారు.

ఎరువుల దుకాణాల్లో తనిఖీలు

ప్రజాశక్తి-గన్నవరం: యూరియా పట్ల రైతులు ఆందోళన చెందాల్సిన పని లేదని గన్నవరం డివిజన్ వ్యవసాయ సంచాలకులు యం.సునీల్ చెప్పారు. మంగళవారం గన్నవరం పట్టణంలోని ప్రైవేటు ఎరువుల దుకాణాలను ఆయన పరిశీలించారు. గన్నవరం మండల వ్యవసాయ అధికారి కే.శివప్రసాద్ కూడా ఉన్నారు. సునీల్ మాట్లాడుతూ త్వరలోనే అన్ని పిఎసిఎస్ లలోనూ, ప్రైవేటు దుకాణాల్లో సరిపడా యూరియా అందుబాటులో ఉంచడం జరుగుతుందని చెప్పారు. రైతులెవరు ఆందోళన చెందవలసిన అవసరం లేదన్నారు. ప్రస్తుతం వస్తున్న దానిని గ్రామాల వారీగా సర్దుబాటు చేస్తున్నామని, అయితే రైతులంతా ఒక్కసారిగా వెళ్లడంతో ఇబ్బంది కలుగుతుందన్నారు. ఏదేమైనా యూరియా కొరతను రైతులు అర్థం చేసుకొని, ప్రస్తుతం అందుబాటులో ఉన్న దానిని ఉపయోగించుకోవాలన్నారు. ఆ తర్వాత బుద్ధవరం పిఎసిఎస్, ప్రైవేటు దుకాణాల వద్ద యూరియా నిల్వలను, పంపిణీ విధానాన్ని పర్యవేక్షించారు.

5న సదస్సును జయప్రదం చేయాలి

ప్రజాశక్తి-మొవ్వ: సిపిఎం సీనియర్ నాయకులు, కార్మిక నేత రావూరి అజయ్‌కుమార్ తృతీయ వర్ధంతి సందర్భంగా ఈనెల 5వ తేదీ శుక్రవారం మధ్యాహ్నం మూడు గంటలకు చినముత్తేవి గ్రామంలో అజయ్‌కుమార్ ఇంటి వద్ద 'వ్యవసాయదారులు ఎదుర్కొంటున్న సమస్యలు-పరిష్కార మార్గాలు' అనే అంశంపై జరిగే సదస్సును జయప్రదం చేయాలని సిపిఎం మండల కార్యదర్శి శీలం నారాయణరావు కోరారు. మండలంలో ఉన్న రైతులు, కౌలు రైతులు, వ్యవసాయ కార్మికులు సదస్సులో పాల్గొనాలని కోరారు.

7న మోపిదేవి ఆలయం మూసివేత

ప్రజాశక్తి-మోపిదేవి: మోపిదేవి గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ వల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయాన్ని ఈ నెల 7వ తేదీ ఆదివారం మధ్యాహ్నం ఒంటి గంట నుంచి చంద్రగ్రహణం సందర్భంగా మూసివేస్తున్నట్లు ఆలయ డిప్యూటీ కమిషనర్, కార్యనిర్వాహణ అధికారి దాసరి శ్రీరామ వరప్రసాదరావు తెలిపారు. 8వ తేదీ సోమవారం ఉదయం మహా సంప్రోక్షణ నిర్వహించి పది గంటల నుంచి యాత్రికులకు స్వామివారి దర్శనం కల్పించనున్నట్లు తెలిపారు.

విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపిన కృష్ణారావు

ప్రజాశక్తి-అవనిగడ్డ: పేద విద్యార్థుల జీవితాల్లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రి ఎంవి కృష్ణారావు వెలుగు నింపారని జనసేన పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మత్తి వెంకటేశ్వరరావు కొనియాడారు మంగళవారం అవనిగడ్డ వంతెన సెంటర్లో వెంకట కృష్ణారావు శతజయంతి వేడుకల్లో భాగంగా కృష్ణారావు విగ్రహానికి నియోజకవర్గ యువ నాయకులు మండలి వెంకట్రాం కోటమి నాయకులు పూలదండలు వేసి నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో గాంధీ క్షేత్రం కార్యదర్శి మట్టి శ్రీనివాసరావు, జనసేన ఉమ్మడి జిల్లాల అధికార ప్రతినిధి రాయపూడి వేణుగోపాల్, బచ్చు వెంకట్ నాథ్ ప్రసాద్, యాసం చిట్టిబాబు, బండే కనకదుర్గ, రాజనాల వీరబాబు బచ్చు రఘునాథ్, గుడివాడ శివరావు తదితరులు పాల్గొన్నారు.



తెలంగాణ మంత్రి ఉత్తమ్ పర్యటన

రంగయ్యబాబు కుటుంబసభ్యులతో మాట్లాడుతున్న మంత్రి

ప్రజాశక్తి-మచిలీపట్నం అర్బన్: చల్లపల్లి మండలంలో జరిగే ఓ ప్రైవేటు కార్యక్రమంలో పాల్గొనేందుకు తెలంగాణ రాష్ట్ర జలవనరులు, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మంగళవారం హెలికాప్టర్లో మచిలీపట్నం నగరంలోని జాతీయ కళాశాలకు చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆయనకు అవనిగడ్డ శాసనసభ్యులు మండలి బుద్ధ ప్రసాద్, మంత్రి ఓఎస్‌డి ప్రకాష్, మచిలీపట్నం ఆర్డిఓ స్వాతి, తహసిల్దార్ మధుసూదన్‌రావు, లక్ష్మీపురం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులు యార్లగడ్డ సోమశేఖర ప్రసాద్, లక్ష్మీపురం నీటి సంఘం అధ్యక్షులు గొర్రెపర్తి సుబ్బారావు తదితరులు స్వాగతం పలికారు. అనంతరం ఆయన చల్లపల్లి వెళ్లారు. **చల్లపల్లి :** చల్లపల్లి మండలం లక్ష్మీపురం పంచాయతీ రామానగరంకు చేరుకున్న మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ స్వాగతం పలికారు. స్నేహితుడు కంఠంనేని వెంకట రంగయ్య బాబు మాతృమూర్తి, కంఠంనేని బాబూ రాజేంద్రప్రసాద్ సతీమణి బసవ భారతిదేవి ప్రథమ వర్ధంతి కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. భారతీదేవీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. రంగయ్య బాబు, సోదరి యార్లగడ్డ శారద దేవి, ఆయుష్ హాస్పిటల్ ఎండీ డాక్టర్ యార్లగడ్డ రమేష్‌బాబు దంపతులు, మాజీ ఎంపీపీ యార్లగడ్డ సోమశేఖర ప్రసాద్ (లంకబాబు)లతో కొద్దిసేపు ఆత్మీయంగా సమావేశమై కుటుంబ విషయాలు చర్చించుకున్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్, టీడీపీ నాయకులు యార్లగడ్డ అరవింద్, కేసీపీ శ్రీనివాసరావు, టీసీ అధ్యక్షులు గొరిపర్తి సుబ్బారావు, బోలెం సాయిబాబు పాల్గొన్నారు. మంత్రి ఉత్తమ కుమార్‌రెడ్డిని చల్లపల్లి మండల కాంగ్రెస్ పార్టీ నేతలు మర్యాదపూర్వకంగా మంగళవారం కలిశారు. సీనియర్ కాంగ్రెస్ నాయకులు మీర్ రిజ్వాన్ నేతృత్వంలో కొండవీటి భాస్కరరావు తదితరులు మంత్రిని కలిసి కండువా కప్పి సత్కరించారు. మాజీ ఎంపీపీ యార్లగడ్డ సోమశేఖర్ ప్రసాద్ (లంక బాబు) కాంగ్రెస్ నేతలను పరిచయం చేశారు.

పిఎసిఎస్‌లో ఆకస్మిక తనిఖీలు

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్: సీతారామపురం పిఎసిఎస్‌ను జిల్లా వ్యవసాయ అధికారిని ఎన్ పద్మావతి మంగళవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు వరి పంటకు ప్రతి దఫా 25 కేజీలు యూరియా మాత్రమే వాడాలని అన్నారు. మోతాదు మించి వాడితే పైరుకు చీడ పీడలు ఎక్కువగా ఆశిస్తాయని, భూమి కూడా నిస్సారంగా మారుతుందని తెలిపారు. ఎరువులు అధిక ధరకు విక్రయిస్తే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎవరైనా అధిక ధరకు విక్రయిస్తే మండల వ్యవసాయ అధికారుల కు తెలియజేయాలని రైతులను కోరారు.యూరియా సరఫరా లో అంతరాయం లేకుండా ప్రతి రైతుకు అందిస్తామని ఆందోళన చెందవద్దని తెలిపారు.

కనీస వేతన చట్టం అమలు చేయాలి

- సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్‌సిహెచ్ శ్రీనివాస్

ప్రజాశక్తి-మైలవరం

అన్ని రంగాల్లోని కార్మికులకు కనీస వేతన చట్టాన్ని అమలు చేయాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ సి హెచ్ శ్రీనివాస్ డిమాండ్ చేశారు. సిఐటియు మైలవరం మండల మహాసభ స్థానిక సిఎంఆర్ కన్వెన్షన్ హాల్లో మంగళవారం జరిగింది. మహాసభ జెండాను డి శ్రీనివాసరావు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శ్రీనివాస్ హాజరై మాట్లాడుతూ లేబర్ కోడ్స్‌ను రద్దు చేయాలని, బిల్డింగ్ వర్కర్స్ సంక్షేమ బోర్డును ప్రారంభించాలని, పంచాయతీ కార్మికులకు కనీస వేతనం రూ.15 వేలు ఇవ్వాలని, మధ్యాహ్న భోజన కార్మికుల బిల్లులు విడుదల చేయాలని, ముఠా కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, ఆటో కార్మికులకు వాహన మిత్ర కింద రూ.25 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఎ కమల, జిల్లా కార్యదర్శి మహేష్, మండల కార్యదర్శి సిహెచ్ సుధాకర్, మండల కమిటీ సభ్యులు ఎం శ్రీనివాసరావు, ఆర్‌ఆర్‌వి పుష్పకుమారి, సిహెచ్ శారద, పి జ్యోతి, వీరమ్మ, చంటి, విజయ్, సరోజినీ పాల్గొన్నారు.

మైలవరంలో జరిగిన సిఐటియు మండల మహాసభలో పాల్గొన్న నాయకులు

6 నుండి క్రికెట్ లీగ్ టోర్నీ

ప్రజాశక్తి-జగ్గయ్యపేట

పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాల మైదానంలో ఈ నెల 6వ తేదీ నుండి కేశినేని శివనాథ్ ఫౌండేషన్ ద్వారా విపిఎల్ క్రికెట్ టోర్నీ జరుగుతుందని ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ టోర్నమెంట్ ఎంపికకు జగ్గయ్యపేట పట్టణంలో మ్యాచ్‌లు జరుగనున్నాయని తెలిపారు. జగ్గయ్యపేట నియోజకవర్గంలోని క్రికెట్ క్రీడాకారులు తమ టీమ్ పేర్లను రిజిస్టర్ చేసుకోవాలని కోరారు. వివరాలకు ఫోన్ నెంబర్లు 82474 04437, 97057 53228లను సంప్రదించాలని సూచించారు.

మున్నేరులోకి దూసుకెళ్లిన బొగ్గు లారీ

ప్రజాశక్తి-వత్సవాయి

అదుపుతప్పి ఓ బొగ్గు లారీ మున్నేరులోకి దూసుకెళ్లిన సంఘటన మండలంలోని లింగాల గ్రామ సమీపంలో మంగళవారం చోటు చేసుకుంది. స్థానికుల సమాచారం మేరకు.. కాకినాడ నుండి బొగ్గుతో వస్తున్న లారీ మఠంపల్లి సాగర్ సిమెంట్ కోసం వెళ్తుండగా చిల్లకల్లు -వైరా రహదారిపై లింగాల బ్రిడ్జి మీద అదుపుతప్పి మున్నేరులోకి దూసుకెళ్లి పల్టీకొట్టింది. డ్రైవర్ అప్రమత్తమై సురక్షితంగా బయటపడ్డాడు. లారీలో ఉన్న బొగ్గు మున్నేరులో కొట్టుకుపోయింది. మంగళవారం సాయంత్రం క్రేన్ సహాయంతో లారీని బయటికి తీశారు. అధికారులు ఎలాంటి హెచ్చరిక బోర్డులు లేకపోవడంతో ప్రమాదాలకు నిలయంగా మారిందని తెలుపుతున్నారు.

బెల్ట్ షాపు తొలగించాలని ఆందోళన

ప్రజాశక్తి-జగ్గయ్యపేట

అక్రమంగా పెట్టిన బెల్ట్ షాపును వెంటనే తొలగించాలని డిమాండ్ చేస్తూ మండలంలోని షేర్ మహమ్మద్ పేట గ్రామంలో మంగళవారం రాత్రి ఐద్వా ఆధ్వర్యంలో మహిళలు బెల్ట్ షాపు ఎదుట జగ్గయ్యపేట రోడ్డుపై కూర్చొని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా మహిళా సంఘం జిల్లా నాయకులు సోమోజు నాగమణి మాట్లాడుతూ గ్రామంలో విచ్చలవిడిగా బెల్ట్ షాపులు వెలిశాయని, ఎన్నోసార్లు ఈ విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ పట్టించుకోలేదని తెలిపారు. మందు బాబుల ఆగడాలకు ఆ వైపుగా వెళ్లేందుకు మహిళలు, విద్యార్థినులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. మద్యం మత్తులో గొడవలు పడుతు స్థానికులను భయాందోళనకు గురిచేస్తున్నారని తెలిపారు. వెంటనే బెల్ట్ షాపును తొలగించి డిమాండ్ చేశారు. చిల్లకల్లు ఎస్‌ఐ టి సూర్య శ్రీనివాస్ సంఘటనా స్థలానికి చేరుకొని మహిళలతో మాట్లాడారు. బెల్ట్ షాప్‌లో మద్యం అమ్మకాలు జరగకుండా చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు. ఆందోళనలో పాతిమూన్, ఇమామ్ బీ, మీరా, జానమ్మ, ఈశ్వరమ్మ, ప్రజాసంఘాల నాయకులు కోటా కృష్ణ, కాకనబోయిన వెంకటేశ్వరరావు, షేక్ గౌస్ మియా పాల్గొన్నారు.

అక్రమంగా రేషన్ బియ్యం స్వాధీనం

ప్రజాశక్తి-మైలవరం

అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకొని వాహనాన్ని సీజ్ చేసినట్లు ఎస్సై సుధాకర్ మంగళవారం తెలిపారు. ఎస్‌ఐ తెలిపిన వివరాల ప్రకారం.. తిరువూరు రోలుపడి గ్రామానికి చెందిన పొణ్యం రమేష్, మునకల్లు గ్రామానికి చెందిన ఇత్యాల రామ కనకాచారి, విజయవాడకు చెందిన పెద్దిరెడ్డి రామచంద్రరావులు అక్రమంగా 54 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని తరలిస్తున్నారు. పక్కా సమాచారంతో సోమవారం రాత్రి మైలవరం మండలం గణపురం గ్రామంలో రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. అక్రమంగా రేషన్ బియ్యం తరలిస్తున్న ముగ్గురిపై పోలీసులు కేసు నమోదు చేశారు.

యూరియా కొరత సృష్టిస్తే చర్యలు

- జగ్గయ్యపేట సహాయ వ్యవసాయ సంచాలకులు భవాని

ప్రజాశక్తి-జగ్గయ్యపేట

జగ్గయ్యపేట నియోజకవర్గంలో 26 సొసైటీలలో 14 సొసైటీలకు 516.6 టన్నుల యూరియా అందిందని, ఇంకా 155 టన్నుల యూరియా త్వరలో వస్తుందని సహాయ వ్యవసాయ సంచాలకులు సి భవాని తెలిపారు. పట్టణంలోని వ్యవసాయ సంచాలకుల కార్యాలయంలో మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ ఇప్పటికే 40 మంది డీలర్లలో 31 మంది డీలర్లకు 1025 టన్నుల యూరియా అందగా, ఇంకా 80 టన్నుల యూరియా త్వరలో వస్తుందని అన్నారు. సాగు విస్తీర్ణాన్ని బట్టి యూరియా ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఆగస్టు మాసానికి రావాల్సిన యూరియాలో ఇంకా సుమారు 250 టన్నుల యూరియా అవసరమై ఉందని, సొసైటీలు, డీలర్లు రైతులకు యూరియాని అమ్మాలని, కృత్రిమ కొరత సృష్టే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

సిసి రోడ్డుకు శంకుస్థాపన

ప్రజాశక్తి-జగ్గయ్యపేట

పట్టణంలోని విలియంపేటలో రూ.30 లక్షల నిధులతో కొత్త సీసీ రోడ్డకు శాసనసభ్యులు శ్రీరామ్ రాజగోపాల్ (తాతయ్య) మంగళవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలుకు ప్రభుత్వం పెద్దపీట వేస్తోందన్నారు. ఈ ఈ కార్యక్రమంలో 14వ వార్డు కౌన్సిలర్ నకిరకంటి వెంకట్, మారేపల్లి శౌరి, మల్లెల కొండయ్య, కాటగాని నరసింహారావు, మల్లెల కనకరాజు, మున్సిపల్ కమిషనర్ కస్తూరావు, తదితరులు పాల్గొన్నారు.

'స్త్రీ శక్తి' మహిళల ఆత్మగౌరవానికి ప్రతీక

- ఎమ్మెల్యే వసంత

ప్రజాశక్తి-మైలవరం

స్త్రీ శక్తి మహిళల ఆత్మ గౌరవానికి ప్రతీక అని, టిడిపి కూటమి ప్రభుత్వంతోనే మహిళల అభ్యున్నతి సాధ్యమని ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ అన్నారు. మంగళవారం స్థానిక ఆర్టీసీ బస్టాండ్ నుంచి పంచాయతీ సెంటర్ వరకు స్త్రీ శక్తిపై కృతజ్ఞతా ర్యాలీ, విజయోత్సవ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవిష్యత్తులో ఎలక్ట్రికల్ ఏసీ బస్సుల్లో కూడా ఉచిత బస్సు ప్రయాణం అమలు చేస్తామని పేర్కొన్నారు.

ప్రవీణను సన్మానిస్తున్న ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య

స్టేట్ మీట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్‌గా ప్రవీణ

నందిగామ : స్టేట్ మీట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్‌గా ఇంటిమాల ప్రవీణ నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆమె తంగిరాల సౌమ్యను మర్యాదపూర్వకంగా మంగళవారం కలిశారు. స్టేట్ మీట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్‌గా నియమితులైన ప్రవీణను సౌమ్య శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

వైఎస్‌ఆర్‌కు ఘన నివాళులు

విజయవాడలో రాజశేఖర్‌రెడ్డి విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న నేతలు

విజయవాడ : వైఎస్ రాజశేఖర్‌రెడ్డి వర్ధంతిని విజయవాడ సెంట్రల్ నియోజకవర్గంతో పాటు కృష్ణలంకలోని పలు డివిజన్లలో మంగళవారం వైసిపి శ్రేణులు, ఆపార్టీ నేతలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆపార్టీ శ్రేణులు, నేతలు పలు సేవా కార్యక్రమాలను నిర్వహించారు. విజయవాడ పోలీసు కంట్రోల్ రూమ్ వద్ద రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి మాజీ మంత్రులు జోగిరమేష్, వెల్లంపల్లి శ్రీనివాస్, మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు, ఆపార్టీ ఎన్‌టిఆర్ జిల్లా అధ్యక్షులు దేవినేని అవినాష్, నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి, నాయకులు పాల్గొన్నారు. సెంట్రల్ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు తన పార్టీ కార్యాలయంలో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి చిత్రపటానికి నివాళులర్పించారు. కృష్ణలంక 22వ డివిజన్‌లో రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు దేవినేని అవినాష్, కార్పొరేటర్ తాడిపర్తి కొండారెడ్డి ఘన నివాళులర్పించారు

కంచికచర్ల : కంచికచర్లలోని స్థానిక నెహ్రూ సెంటర్‌లోని వైఎస్ఆర్ విగ్రహానికి ఎమ్మెల్సీ అరుణ్ కుమార్ పూలమాలలేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పట్టణ వైసిపి అధ్యక్షుడు వేమా సురేష్ బాబు, పార్టీ రాష్ట్ర కార్యదర్శి వాసుదేవరావు పాల్గొన్నారు.

మైలవరం : మైలవరంలోని అనిమిరెడ్డి కాంప్లెక్స్ వద్ద వైఎస్ఆర్ విగ్రహానికి మాజీ మంత్రి మైలవరం నియోజకవర్గ ఇన్చార్జి జోగి రమేష్ నివాళులర్పించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నాయకులు అప్పిడి కిరణ్ కుమార్ రెడ్డి, గర్నెపూడి వెంకట్రావు,సత్యనారాయణ రెడ్డి, పాల్గొన్నారు.

వత్సవాయి : వత్సవాయిలో గాంధీ బొమ్మ సెంటర్‌లో వైఎస్ఆర్ విగ్రహానికి ఎంపిపి కోలుసు రమాదేవి, ఏసుపోగు దేవమణి నివాళు లర్పించారు. కార్యక్రమంలో మండల వైసిపి అధ్యక్షులు గుత్తా శంకర్రావు, మాజీ ఎంపీపీ రూప్లా నాయక్, పాల్గొన్నారు.

విజయవాడ సిటీ : పశ్చిమ నియోజకవర్గం 52వ డివిజన్‌లో పోతిన రాము యూత్ ఆధ్వర్యంలో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి వర్ధంతిని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాసరావు, నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి పాల్గొని వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు.

జగ్గయ్యపేట: రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా జగ్గయ్యపేట పట్టణంలోని విలియంపేట, కన్యకుమారి షాప్ సెంటర్, క్రిస్టియన్ పేట, కోదాడ రోడ్ యాక్సిస్ ఏటీఎం, ఆర్టీసీ బస్టాండ్, విజయవాడ రోడ్డు బైపాస్, ధనంబోడు, తొర్రగుంట పాలెం, కాకాని నగర్ ప్రాంతాలలో ఉన్న వైయస్సార్ విగ్రహాలకు జగ్గయ్యపేట నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ ఇన్-ఛార్జ్ తన్నీరు నాగేశ్వరరావు, రాష్ట్ర కార్యదర్శి ఇంటూరి రాజగోపాల్ (చిన్న), పట్టణ పార్టీ అధ్యక్షులు పఠాన్ ఫిరోజ్ ఖాన్ వైఎస్ఆర్ విగ్రహాలకు నివాళులర్పించారు.

రెడ్డిగూడెం : రెడ్డిగూడెం మండలంలో వివిధ గ్రామాల్లో వైయస్ రాజశేఖర రెడ్డి వర్ధంతిని నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో ఆ పార్టీ మండల అధ్యక్షుడు కుప్పిరెడ్డి వెంకటరెడ్డి, జెడ్పీటీసీ సభ్యులు పాలంకి విజయ భాస్కర్ రెడ్డి, వైస్ ఎంపీపీ చాట్ల రాబర్ట్, ఎంపీటీసీ సభ్యులు వరప్రసాద్ రెడ్డి పాల్గొన్నారు.

నందిగామ : నందిగామలో నిర్వహించిన వైఎస్ రాజశేఖర్‌రెడ్డి వర్ధంతి కార్యక్రమంలో వైసిపి నందిగామ నియోజకవర్గ ఇన్చార్జి మొండితోక జగన్మోహనరావు, శాసన మండలి సభ్యులు మొండితోక అరుణ్ కుమార్ పాల్గొన్నారు. రాజశేఖర్ రెడ్డి విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాలను ప్రారంభించారు.

గంపలగూడెం: వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి తోటమూలలో ఉన్న వైఎస్ఆర్ విగ్రహానికి పలువురు నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మందపాటి ఉమామహేశ్వర్ రెడ్డి, జెడ్పిటిసి సభ్యుడు కోట శామ్యూల్, గోగులమూడి చెన్నకేశవరెడ్డి, టౌన్ పార్టీ అధ్యక్షుడు కొత్తకొండ నరసింహారావు, అనుమోలు కష్టారావు, పాల్గొన్నారు.

దొంగతనాలకు పాల్పడుతున్న దంపతులు అరెస్టు

రూ.55 లక్షల విలువ చేసే బంగారం, వెండి వస్తువులు స్వాధీనం

వివరాలు తెలియజేస్తున్న ఎస్పి గంగాధరరావు

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)

మంచితనం ముసుగులో తెలిసిన వారి ఇంటి వద్ద దొంగతనాలకు పాల్పడుతున్న దంపతులను అదుపులోకి తీసుకుని వారివద్ద నుండి 600 గ్రాముల బంగారం, సుమారు 92.800 గ్రాముల వెండి వస్తువులు స్వాదీన పర్చుకోవటం చేసుకోవడం జరిగిందని జిల్లా ఎస్పీ ఆర్ గంగాధరరావు తెలిపారు. జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖర్ల సమావేశంలో జిల్లా ఎస్పీ కేసు పూర్వాపరాలను వెల్లడించారు. చల్లపల్లి నారాయణరావు నగర్ కు చెందిన దంపతులు షేక్ రహంతున్నీసా,షేక్ నజిబుల్లా లు ఇరుగు పొరుగు వారిని మంచి మాటలు చెప్పి పరిచయం చేసుకుని స్నేహ సంబంధాలను మెరుగుపరచుకొని, వారి యొక్క విలువైన వస్తువులు ఎక్కడ భద్రపరుస్తారో గమనిస్తూ, వారూ ఇంటి వద్ద లేని సమయంలో అనుమానం రాకుండా దొంగతనాలకు పాల్పడుతు ఉండేవారన్నారు.ఈ నేపథ్యంలో నారాయణరావు నగర్ నందుగల నర్రా ప్రభావతి భర్త వెంకటేశ్వరరావు తన ఇంటికి తాళం వేసి ఎప్పుడు పెట్టే లాగానే ఇంటి బయట గ్రైండర్లో పెట్టి గుడికి వెళ్ళగా, వచ్చేసరికి తను బీరువాలో పెట్టిన 158 గ్రాముల బంగారపు వస్తువులు, ఒక కేజీ వెండి వస్తువులు కనపడకపోయేసరికి ఆగస్టు 26 న తేదీన చల్లపల్లి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. దీంతో అవనిగడ్డ డి.ఎస్.పి శ్రీవిద్య ఆధ్వర్యంలో చల్లపల్లి ఎస్సై పి.ఎస్.వి సుబ్రహ్మణ్యం మరియు మోపిదేవి ఔట్ పోస్ట్ ఎస్సై వై.వి.వి సత్యనారాయణ ఆధ్వర్యంలో రెండు ప్రత్యేక బందాలు ఏర్పాటు చేసి దర్యాప్తు చేయడం జరిగిందన్నారు దర్యాప్తులో భాగంగా పోలీసులకు రాబడిన సమాచారం మేరకు ఆగస్టు 29 తేదీన పెదకళ్ళేపల్లి క్రాస్ రోడ్ ఎన్ హెచ్ 216 హైవే పైన గల రోడ్డు మార్జిన వద్ద పక్క ఇంటిలో అద్దెకు ఉంటున్న భార్యాభర్తల మీద అనుమానంతో వారి ఇరువురిని అదుపులోనికి తీసుకుని విచారించగా వారు నేరం అంగీకరించడంతో రూ.55 లక్షల విలువైన వస్తువులను స్వాధీనం చేసుకున్నామన్నారు.

పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి-అవనిగడ్డ: ప్రముఖ పారిశ్రామికవేత్త, కూటమి నాయకులు విక్కుర్తి వీర రాఘవయ్య ఫౌండేషన్ చైర్మన్ విక్కుర్తి వెంకట శ్రీనివాసరావు కార్యాలయంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి జనసేన పార్టీ అధినేత కొణిదెల పవన్‌కళ్యాణ్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. విక్కుర్తి రాంబాబు ఆధ్వర్యంలో కేక్‌ను విక్కుర్తి రాఘవ నాయుడు కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు ఉపముఖ్యమంత్రిగా పవన్ కళ్యాణ్ చేస్తున్న సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది విక్కుర్తి రామకృష్ణ, పులిగడ్డ చంద్ర, బర్మా శ్రీనివాసరావు, రేపల్లె ముసలయ్య, బర్మా బుజ్జి, భూపతి, నాంచారయ్య, బొప్పన రమణ, భూపతి సాంబశివరావు, బొప్పన తాతయ్య, రేపల్లె ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

ప్రజాశక్తి-మచిలీపట్నం అర్బన్: కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వం సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.వి నరసింహారావు పేర్కొన్నారు. మంగళవారం మచిలీపట్నం బుట్టాయిపేట జ్యోతిబా పూలే విజ్ఞాన కేంద్రంలో బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దాదాపు 25 లక్షల మంది కార్మికులు భవన నిర్మాణ పనుల్లో ఉపాధి పొందుతుండగా, 18 లక్షల మంది కార్మికులు రాష్ట్ర బిల్డింగ్ వర్కర్స్ వెల్ఫేర్ బోర్డులో సభ్యులుగా ఉన్నారన్నారు. రాష్ట్ర విభజన జరగక ముందు భవన నిర్మాణ కార్మికులకు, ఈ రంగంపై ఆధారపడి జీవనం సాగించే ఇతర కార్మికులకు సంక్షేమ పథకాలు అమలు చేశారని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాకముందు బిల్డింగ్ వర్కర్స్ సంక్షేమ బోర్డు పునరుద్ధరిస్తామని హామీ ఇచ్చిందని పేర్కొన్నారు. గత వైసిపి ప్రభుత్వం జీవో నెంబర్ 1214 తెచ్చి భవన నిర్మాణ కార్మికులకు అందుతున్న సంక్షేమ పథకాలను నిలిపివేసింది అన్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన హామీలను మర్చిపోయిన కూటమి ప్రభుత్వం కళ్ళు తెరిపించేలా సెప్టెంబర్ 15న రాష్ట్ర లేబర్ కమిషనర్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించడం జరుగుతుందని, ఈ ధర్నాలో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న భవన నిర్మాణ కార్మికుల పెద్ద సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు కళ్లెం వెంకటేశ్వరావు. కష్ణా జిల్లా భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షులు రాజనాల సురేష్ సహాయ కార్యదర్శి పెదబాబు పాల్గొన్నారు.

ధర్నా పోస్టర్‌ను విడుదల చేస్తున్న నాయకులు

బాలనాగమ్మ నాటకం ప్రదర్శన

ప్రజాశక్తి - గుడివాడ : బాలనాగమ్మ నాటకం అంటే ప్రేక్షకులకు ఒళ్ళు గగుర్పొ పోతుందని, జానపద పద్య నాటకాలకు ప్రభుత్వం మళ్ళి జీవం పోస్తుందని కూటమి నాయకులు కొత్త సుబ్బారావు అన్నారు. సోమవారం రాత్రి స్థానిక 35వ వార్డులోని రత్నమాల వీధిలో గణపతి నవరాత్రుల సందర్భంగా ఫ్రెండ్స్ సర్కిల్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సృజనాత్మకత, సంస్కృతి సమితి విజయవాడ సౌజన్యంతో శ్రీవిమల నాట్యమండలి అధ్యక్షురాలు ఎస్.కోటేశ్వరి సమర్పించు బాలనాగమ్మ పద్య నాటకం ప్రదర్శించారు. ఈ నాటకంలో పాత్రదారులు బాలనాగమ్మగా బి.నాగలక్ష్మీ, సంగుగా బి.విజయరాణి, బాలవర్ధినిగా ఎస్.కోటేశ్వరి, 1వ ఫకీర్‌గా బి.శ్రీనివాస్‌నాయుడు, 2వ ఫకీర్‌గా లోయ రాధకృష్ణ, తలారి తిప్పడుగా ఈగ నాగేశ్వరరావు, లచ్చ మంజరిగా బి.శోభారాణి తదితరుల ప్రదర్శన ప్రేక్షకులను ఆకట్టుకుంది.

నందివాడలో...

వైఎస్సార్‌కు ఘన నివాళి

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 16వ వర్ధంతి సందర్భంగా మండలంలోని పలు గ్రామాల్లో ఆయన విగ్రహాలకు పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. మండల కేంద్రమైన గుడ్లవల్లేరు వైయస్సార్ బ్రిడ్జి వద్దనున్న ఆయన విగ్రహానికి ఎంపీపీ కొడాలి సురేష్, వైస్ ఎంపీపీ రవికుమార్, గుదే రవి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అలాగే మండలంలోని వడ్లమన్నాడు గ్రామంలోని వైయస్సార్ విగ్రహానికి ఆ గ్రామ సర్పంచ్ కటికల జ్యోతిలత ప్రవీణ్ నివాళులర్పించారు. **కోడూరు:** ప్రధాన సెంటర్లో వైయస్సార్ చిత్రపటానికి వైసీపీ నేతలు, ప్రజాప్రతినిధులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కోడూరు మండల వైసిపి అధ్యక్షులు పరిసే మాధవరావు పాల్గొన్నారు. **గన్నవరం:** జెడ్పీటీసీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో గన్నవరం జెడ్పీటీసీ అన్నవరపు ఎలిజబెత్ రాణి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్ రత్నామాల, జయ క్రియేషన్ అధ్యక్షురాలు అన్నవరపు జయ లక్ష్మీ, ఈద పద్మ పాల్గొన్నారు. **మోపిదేవి:** మోపిదేవి ప్రధాన సెంటర్లో మండల కన్వీనర్ గరికపాటి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంఎల్ఏ సింహాద్రి రమేష్‌బాబు పాల్గొన్నారు. **నందివాడ:** నందివాడ బ్యాంక్ సెంటర్ వద్ద నిర్వహించిన కార్యక్రమంలో ఎంపీపీ పెయ్యల ఆదాం, జనరల్ సెక్రెటరీ కందుల నాగరాజు, దేశిరెడ్డి రామ్మోహన్‌రెడ్డి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కొండపల్లి రంగారెడ్డి, సర్పంచ్ సరేళ్ళ రత్నకుమారి, వైస్ ప్రెసిడెంట్ రాజుల, చంద్రశేఖర్, బట్టిపాటి శ్రీనివాస్ రెడ్డి, కష్ణారెడ్డి పాల్గొన్నారు. **కంకిపాడు:** కంకిపాడు మండలంలో నిర్వహించిన పలు సేవా కార్యక్రమాల్లో సమన్వయ కర్త దేవభక్తుని చక్రవర్తి పాల్గొన్నారు. **పామర్రు:** మాజీ ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్ తన కార్యాలయంలోను, పామర్రు, కొండిపర్రు తదితర గ్రామాలలోని వైఎస్సార్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ ఉపాధ్యక్షుడు ఆరేపల్లి శ్రీనివాసరావు, ఎంపీటీసీ సభ్యుడు తాడిశెట్టి శ్రీనివాసరావు, ఉప సర్పంచ్ బాల వెంకటేశ్వర రెడ్డి, కాకర్ల వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. **పమిడిముక్కల:** కపిలేశ్వరపురం వీరంకిలాకు పమిడిముక్కలలో వైఎస్సార్ విగ్రహాలకు మాజీ ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో యలమంచిలి గణేష్, కొడమంచిలి మహేష్, చంద్రపాల్ పాల్గొన్నారు. **అవనిగడ్డ:** అవనిగడ్డ వైసిపి కార్యాలయం వద్ద రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి మాజీ ఎమ్మెల్యే, పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ సింహాద్రి రమేష్ బాబు, ఎంపిపి తుంగల సుమతి దేవి పూలదండలు వేసి నివాళులర్పించారు. అనంతరం ర్యాలీగా వెళ్లి బస్టాండ్ సెంటర్లోని రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి రమేష్‌బాబు పూలదండలు వేసి నివాళులర్పించారు. అనంతరం ప్రభుత్వ ఏరియా వైద్యశాల వద్దకు వెళ్లి వైద్యశాలలోని రోగులకు రొట్టెలు, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి చింతలపూడి లక్ష్మీనారాయణ, సింహాద్రి వెంకటేశ్వరరావు, రేపల్లె శ్రీనివాసరావు, నలకుర్తి రమేష్ పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆర్టీసీ బస్టాండ్ వద్ద రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి మండల అధ్యక్షులు నరహరిశెట్టి శ్రీమన్నారాయణ పూలదండలు వేసి నివాళులర్పించారు. **గుడివాడ :** స్థానిక రాజేంద్రనగర్‌లోని వైసిపి కార్యాలయంలో 35వ వార్డులోని వైఎస్ విగ్రహం వద్ద నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకుడు దుక్కిపాటి శశిభూషణ్, నాయకులు మండలి హనుమంతరావు, ఎంవి నారాయణరెడ్డి, ఏలేటి విలియంజోషి తదితరులు పాల్గొన్నారు.

యూరియా కోసం తప్పని అవస్థలు

(మొదటి పేజీ తరువాయి)

వరి సాగవుతోందని, ఇప్పుటి వరకు పిఎసిఎస్‌ల ద్వారా 13 టన్నులు, ప్రైవేట్ డీలర్ల ద్వారా 200 టన్నుల యూరియా పంపిణీ చేసినట్లు తెలిపారు.

మీడియాతో మాట్లాడుతున్న లక్ష్మణస్వామి

వీరపనేనిగూడెంలో రైతుల ఆందోళన

గన్నవరం మండలం వీరపనేనిగూడెం పిఎసిఎస్ వద్దకు వందల సంఖ్యలో రైతులు యూరియా కోసం ఎగబడ్డారు. దీంతో అక్కడ తోపులాట జరిగింది. వారిని అదుపు చేయడం సొసైటీ సిబ్బంది వల్ల కాలేదు.

వీరపనేనిగూడెం సొసైటీకి 400 కట్టల యూరియా వచ్చింది. దీంతో తెల్లవారుజామున 4 గంటల నుండి ఆధార్ కార్డు తీసుకుని రైతులు లైన్లో నిలబడ్డారు. అయితే సాయంత్రం నాలుగు గంటల వరకు లైన్లో ఉన్నా వారికే నిరాశే మిగిలింది. అందరికీ యూరియా బస్తాలు అందలేదు. 400 బస్తాలు 200 మందికే సరిపోయాయి. మరో 200 మంది వెనక్కి వెళ్లిపోయారు. మళ్లీ లోడు ఎప్పుడు వస్తుందని సొసైటీ సెక్రెటరీని ప్రశ్నిస్తే సరైన సమాధానం రాలేదు. దీంతో రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఆందోళన చేపట్టారు. వీరి ఆందోళనకు ఎపి రైతు సంఘం నాయకులు ఎస్.సాంబశివరావు, మల్లంపల్లి ఆంజనేయులు మద్దతు తెలిపి మాట్లాడుతూ గన్నవరం మండలం వీరపనేనిగూడెం, బుద్ధవరం, ముస్తాబాద తదితర గ్రామాల్లో యూరియా కొరత వేధిస్తోందన్నారు. ఈకార్యక్రమంలో బొమ్మారెడ్డి సుబ్బారెడ్డి, కుంభం వీర గంగాధర్ రావు, మిరప నాగేశ్వరావు పాల్గొన్నారు.

విజిలెన్స్ డిఎస్‌పితో మాట్లాడుతున్న అజ్మీర వెంకటేశ్వరరావు

ఆక్వా రైతులను ఆదుకోవాలి : అజయ్ ఘోష్

రైతులకు సరిపడా యూరియా, పొటాష్ ఎరువులను అందించాలని, ఆక్వా రైతుల రొయ్యలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కొనుగోలు చేయించి ఆదుకోవాలని కోరు తూ బంటుమిల్లిలో రైతులు ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎపి రైతు సంఘం కృష్ణాజిల్లా కార్యదర్శి గౌరిశెట్టి నాగేశ్వరరావు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చిత్తశుద్ధితో రైతులను, ఆక్వా రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల కార్యదర్శి లంకదాసుల అజయ్ ఘోష్, గౌరిశెట్టి నారాయణ, వెంట్రపాటి రాంబాబు, సుంకర వెంకన్న, బొడ్డు నాగరాజు, తమ్ము శ్రీనివాసరావు, తోట ఆంజనేయులు, సిఐటియు నాయకులు మాజేటి శ్రీనివాసరావు, నాగిశెట్టి చంద్రశేఖర్, నాగిశెట్టి కష్ణమూర్తి, కె.శ్యామసుందర్రావు, వంగల రాజా పాల్గొన్నారు.

విస్సన్నపేటలో ధర్నా

యూరియా, కాంప్లెక్స్ ఎరువులు సరఫరా చేయాలని డిమాండ్ చేస్తూ ఎన్‌టిఆర్ జిల్లా విస్సన్నపేటలోని వ్యవసాయ శాఖ కార్యాలయం ఎదుట సిపిఎం, రైతు సంఘాల ఆధ్వర్యంలో రైతులు ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు పులిబల్ల ఏడుకొండలు, సిపిఎం మండల కార్యదర్శి విస్సంపల్లి నాగరాజు, నాయకులు గద్దల రామకృష్ణ, కరెడ్ల ధనలక్ష్మి, శ్రీనివాసరావు, చిట్టిబాబు, పోతురాజు, శ్రీనివాసరావు, అప్పారావు పాల్గొన్నారు. అనంతరం మండల ఇన్చార్జి ఎఒ శ్రీనివాసరావుకు వినతిపత్రం అందజేశారు.

యూరియా సకాలంలో ఇవ్వాలి : పి.వి.ఆంజనేయులు

యూరియా కొరతపై విజయవాడ రూరల్ మండలం నున్న గ్రామంలోని సొసైటీ అధికారులను ఎపి రైతు సంఘం ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి పి.వి.ఆంజనేయులు, నాయకులు జి.వి.రంగారెడ్డి, గుంటక చిన వెంకటరెడ్డి, కె.శ్రీనివాసరెడ్డి సొసైటీ అధికారులను కలిశారు. సకాలంలో యూరియా అందించాలని ఆంజనేయులు కోరారు. పనులు మానుకొని యూరియా కోసం సొసైటీ చుట్టూ తిరగాల్సి వస్తోందని రైతులు పోలారెడ్డి కొండలరెడ్డి, గుంటక హనుమాన్ రెడ్డి తదితర రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షుడు ఏ.వెంకటేశ్వరరావు కూడా పాల్గొన్నారు.

రిటైనింగ్ వాల్ ఎత్తు పెంచాలని ధర్నా

విజయవాడ : విజయవాడ, తూర్పు సిటీ, 15వ డివిజన్, రామలింగేశ్వర నగర్ ప్రాంతంలో కృష్ణా నదిపై ఉన్న రిటైనింగ్ వాల్ ఎత్తును పెంచి నిర్మాణం చేపట్టాలని, వరద ముంపు నుంచి కృష్ణ కరకట్ట ప్రాంత వాసులను కాపాడాలని డిమాండ్ చేస్తూ సిపిఎం ఆధ్వర్యంలో మంగళవారం నిరసన నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం తూర్పు నగర కార్యదర్శి పుప్పాల కృష్ణ మాట్లాడుతూ.. రామలింగేశ్వర నగర్ స్మశాన వాటిక ప్రాంతంలో రిటైనింగ్ వాల్ ఎత్తు తగ్గించి కట్టడం వల్ల గత సంవత్సరం కృష్ణా నదికి వరదలు వచ్చిన సమయంలో గాంధీ కాలనీ, కళానగర్, కోటి నగర్ వరద ముంపునకు గురై ఆస్తి నష్టం తీవ్రంగా జరిగిందని తెలిపారు. సిఎం చంద్రబాబునాయుడు రామలింగేశ్వనగర్ ప్రాంతంలో పర్యటించి ఎత్తు తగ్గించి కట్టిన రిటైనింగ్ వాల్‌ను వెంటనే పూర్తి చేస్తామని హామీ ఇచ్చి సంవత్సరం పూర్తయినా నేటికీ సమస్య పరిష్కారంకాలేదన్నారు. ఇటీవల భారీ వర్షాల నేపథ్యంలో రిటైనింగ్ వాల్ పక్కన నివాసం ఉంటున్న ప్రజలు తీవ్ర భయాందోళనకు గురయ్యారని తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వెంటనే రిటైనింగ్ వాల్ ఎత్తు పెంచి నిర్మాణం చేపట్టాలని, కృష్ణా కరకట్ట ప్రాంత వాసుల భయాందోళనను తొలగించాలని, రిజిస్ట్రేషన్‌తో కూడిన ఇళ్ల పట్టాలను ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో తూర్పు నగర కమిటీ సభ్యులు ఎన్.నాగేశ్వరరావు, స్థానిక నాయకులు జి.కె.ప్రసాద్, నాగబాబు, గణేష్, మహిళా నాయకులు శాంతి, ఆశా, స్థానిక ప్రజలు పాల్గొన్నారు..

ధర్నా చేస్తున్న సిపిఎం నాయకులు, స్థానిక ప్రజలు

ఆశాలకు కేర్ అండ్ కమ్యూనిటీ ప్రోగ్రామ్

విజయవాడ సిటీ : విజయవాడ వన్‌టౌన్‌లోని కలరా ఆస్పత్రిలో మంగళవారం డాన్‌బోస్కో నవజీవన్ బాల భవన్ సంస్థ ఆధ్వర్యాన ఆశా వర్కర్లకు కేర్ అండ్ కమ్యూనిటీ ప్రోగ్రామ్ నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి నవజీవన్ బాల భవన్‌లో ప్రోగ్రామ్ మేనేజర్ వసంత కుమారి మాట్లాడుతూ సమాజంలో అందరూ కలిసి పని చేయాలన్నారు. పిల్లలు చదువు మానివేసి వ్యసనాలకు బానిసలవుతున్నారని, పిల్లల కోసం అందరు కలిసి పని చేస్తే వారికి మంచి భవిష్యత్తు ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాన్‌బోస్కో లెర్నింగ్ సెంటర్ టీచర్లు చిన్నమ్మ, శ్రావణి, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

నగరంలో 'అందెల రవమిది' చిత్ర బృందం సందడి

ప్రజాశక్తి- విజయవాడ అర్బన్

అందెల రవమిది చిత్రీ యూనిట్ టీజర్ లాంచ్ కార్యక్రమం మంగళవారం సాయంత్రం నగరంలో జరిగింది. దర్శకుడు కార్తీక్ మాట్లాడుతూ భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను మేలుకొలిపే చిత్రమని, ఈ చిత్రం సెప్టెంబర్ రెండో వారంలో థియేటర్లో విడుదలవుతుందని, తప్పకుండా ప్రేక్షకులు ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో చిత్ర నిర్మాత దావులూరి ఇందిరాణి మాట్లాడుతూ ఈ చిత్రం ప్రివ్యూ దేశ విదేశాల్లో ఎంతోమందితో ప్రశంసలు పొందిందని అన్నారు. మన వాళ్లు కూడా ఈ చిత్రాన్ని ఆదరించాలని కోరారు. సంగీత దర్శకుడు కొనకళ్ల కార్తీక్ మాట్లాడుతూ ఈ సినిమాలో పాటలకు స్వరాలు సమకూర్చడం చాలా ఆనందంగా ఉందని, ఈ సినిమాలో ప్రతి పాట శ్రావ్యంగా ఉంటుందని తెలియజేసి ఈ సినిమాలోని ఒక పాటను మధురంగా ఆలపించారు. ఈస్ట్ వెస్ట్ ఎంటర్టైన్మెంట్ సీఈవో రాజీవ్ మాట్లాడుతూ ఈ సినిమా తీయడానికి ఎంతో కష్టపడ్డామని కానీ ఈ సినిమా కి వచ్చిన ప్రశంసలు వాటన్నింటినీ మరిచిపోయేలా చేసిందని ఈ సినిమా దాదాపు 70 శాతం అమెరికా పరిసర ప్రాంతాల్లో నిర్మించడం జరిగిందని తెలిపారు. మరో ముఖ్య అతిథిగా విచ్చేసిన స్కౌట్ అండ్ గౌట్ అధ్యక్షులు పెసర్లంక రమణ మాట్లాడుతూ ఈ చిత్ర యూనిట్ ఎంతో కష్టపడి సినిమా తీసిందని, తప్పకుండా మంచి సినిమా అవుతుందని, ప్రేక్షకుల ఆదరించాలని కోరారు.

7న సీనియర్ సాఫ్ట్ టెన్నిస్ జట్ల ఎంపికలు

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్

ఎన్‌టిఆర్ జిల్లా సాఫ్ట్ టెన్నిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 7న జిల్లా సీనియర్ పురుషుల, మహిళల జట్ల ఎంపికలు నిర్వహిస్తున్నట్లు ఆ సంఘ ప్రధాన కార్యదర్శి కె.దిలీప్ ప్రసన్న బాబు తెలిపారు. పటమట చెన్నుపాటి రామకోటయ్య నగరపాలక సంస్థ స్టేడియంలోని టెన్నిస్ కాంప్లెక్స్‌లో 7వ తేదీ ఉదయం 7 గంటలకు ఎంపికలు జరుగుతాయని పేర్కొన్నారు. ఆసక్తి గల క్రీడాకారులు ఆధార్ కార్డు, జన్మదిన ధృవీకరణ పత్రంతో హాజరుకావాలని కోరారు. ఎంపికైన జట్లు సెప్టెంబర్ 27, 28 తేదీల్లో విజయవాడలో జరుగనున్న రాష్ట్ర స్థాయి సీనియర్ సాఫ్ట్ టెన్నిస్ ఛాంప్‌లో పాల్గొంటాయని తెలిపారు.

మోహినీ విజయం పద్య నాటకం ప్రదర్శన

విజయవాడ : ఆంధ్రప్రదేశ్ భాషా సాంస్కృతిక శాఖ, సజనాత్మక సమితి సౌజన్యంతో శ్రీ నవ్య కళా నాట్యమండలి (గుడివాడ) వారు మంగళవారం రాత్రి పాయకాపురంలో "మోహినీ విజయం" పౌరాణిక పద్య నాటకాన్ని ప్రదర్శించి ప్రేక్షకుల్ని మెప్పించారు. రాక్షస రాజు భస్మాసురుడుగా అగురు త్రినాథ్ నాయుడు (ఆర్గనైజర్), విష్ణుమూర్తిగా కెవి రమణారావు, శంకరుడుగా గంటా సింహాచలం నాయుడు, నారదుడుగా కోటి నాగులు, మోహినిగా ఎం.లక్ష్మి, లక్ష్మీదేవిగా దుర్గ, చిక్కాసురుడుగా ఎన్ సాంబశివరావు, దిక్కాసురుడుగా చిన్ని చిట్టిబాబు పాత్రోచితంగా నటించారు. నాటకానికి నాగేశ్వర శర్మ దర్శకత్వం వహించారు. అధిక సంఖ్యలో ప్రేక్షకులు హాజరైన ఈ నాటకానికి సంగీతం బొత్స సూర్యనారాయణ, డోలక్ మారుతీనగర్ రాము, క్లారినెట్ శేఖర్, డ్రస్ అండ్ మేకప్ ఏడుకొండలు (బందరు) సమకూర్చారు.

13న జాతీయ లోక్ అదాలత్

ప్రజాశక్తి-మైలవరం

ఈ నెల 13న జరిగే జాతీయ లోక్ అధాలత్‌ను జయప్రదం చేయాలని మైలవరం మండల న్యాయ సేవా అధికార సంస్థ చైర్మన్ జ్యూడిషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ ఎం శైలజ పిలుపునిచ్చారు. మైలవరం కోర్టు ఆవరణలో మంగళవారం జరిగిన సమావేశంలో శైలజ మాట్లాడుతూ మైలవరం కోర్టు పరిధిలో ఎక్కువ కేసులు పరిష్కారం అయ్యే విధంగా న్యాయవాదులు, పోలీసులు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. రాజీ పడటానికి అవకాశం ఉన్న సివిల్, క్రిమినల్, మనోవర్తి, బ్యాంక్, చెక్ కేసులు రాజీ చేసే విధంగా కక్షిదారులను చైతన్యం చేసి ఎక్కువ కేసులో పరిష్కారం అయ్యేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో మైలవరం బార్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు ఆర్ రమేష్ బాబు, జి శ్రీనివాసరావు, న్యాయవాదులు పాల్గొన్నారు.

అనుభవజ్ఞుల సూచనలతో కెరియర్ నిర్మించుకోండి

- గ్లోబల్ యూనివర్సిటీ ఫెయిర్‌లో వక్తలు

ప్రజాశక్తి- ఎడ్యుకేషన్

పదో తరగతి, ఇంటర్మీడియేట్ తరువాత ఏమి చదవాలి, ఏ కోర్సు తీసుకోవాలనే సందిగ్ధంలో విద్యార్థులు, తల్లిదండ్రులు ఉంటారని.. వారిలో సరైన స్పష్టత ఉండదని బ్లూమింగ్ డేల్ ఇంటర్నేషనల్ స్కూల్ అకడమిక్ కో-ఆర్డినేటర్ సుధారాణి లావు తెలిపారు. ఎడ్యుకేషన్ ఫెయిర్, కెరియర్ కౌన్సిలింగ్, కెరియర్ గైడెన్స్ ద్వారా తర్వాత ఏమి చదివితే బాగుంటుందనేది విద్యార్థులకు ఒక స్పష్టత వస్తుందని చెప్పారు. విజయవాడ శివారు ప్రాంతంలోని పెనమలూరులో బ్లూమింగ్ డేల్ ఇంటెర్నేషనల్ స్కూల్‌లో గ్లోబల్ యూనివర్సిటీ ఫెయిర్-2025ను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఫెయిర్‌ను బ్లూమింగ్ డేల్ ఇంటెర్నేష్నల్ స్కూల్ అకడమిక్ కో ఆర్డినేటర్ సుధారాణి లావు, అడ్మిన్ హెడ్ పద్మలత రిబ్బన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సుధారాణి మాట్లాడుతూ.. కెరియర్ గైడెన్స్, కెరియర్ కౌన్సిలింగ్ ఉంటే విద్యార్థులు ఒక స్పష్టతకు రావడానికి దోహదపడుతుందన్నారు. మొదటిసారి ఇలాంటి ఫెయిర్‌ను నిర్వహిస్తున్నామని, తల్లిదండ్రులకు కూడా ఒక అవగాహన ఏర్పడుతుందని తెలిపారు. పద్మలత మాట్లాడుతూ విద్యార్థుల్లో నైపుణ్యాలు పెంపొందించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. ప్రిన్సిపాల్ హర్‌సిమ్రన్ కౌర్ మాట్లాడుతూ.. వివిధ రకాల కోర్సులు, ఉపకారవేతనాలు దేశ, విదేశ విశ్వవిద్యాలయాల్లో ఎక్కడ లభిస్తున్నాయి, అందులో ప్రవేశాలు పొందాలంటే ఎటువంటి నైపుణ్యాలు పొందాలి, ఎటువంటి అర్హతలు ఉండాలి, వీసా సదుపాయం తదితర వివరాలపై విద్యార్థులు, తల్లిదండ్రులు అవగాహన పెంచుకున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో డైరెక్టర్ సుభాష్ అట్లూరి, చైర్మన్ అట్లూరి విజయ్‌బాబు పాల్గొన్నారు.

రేషన్ బియ్యం మాఫియా దందా

- మామూళ్లమత్తులో అధికారులు

ప్రజాశక్తి- నందిగామ

నందిగామలో రేషన్ బియ్యం మాఫియా దందా అడ్డగోలుగా సాగుతోంది. చౌక ధరల దుకాణాల్లో పేదలకు పంపిణీ చేయాల్సిన రేషన్ బియ్యం నేరుగా బ్లాక్ మార్కెట్‌కు తరలిపోతోంది. రేషన్ డీలర్లకు కాసులు వర్షం కురుస్తోంది. నందిగామ నియోజవర్గంలో ఇద్దరు ప్రధాన వ్యక్తులు అధికార పార్టీ అండ చూసుకొని మాఫియాగా ఏర్పడి కొన్నేళ్లుగా రేషన్‌పై పెత్తనం సాగిస్తున్నారు. ఎవరికి ఇవ్వాల్సిన మామూలు వారికి నెలవారిగా అందజేస్తూ తమకు అడ్డు రాకుండా చూసుకుంటున్నారు. జగ్గయ్యపేట నియోజకవర్గంలో మూడు మండలాల్లో రేషన్ బియ్యం అక్రమ రవాణా సాగుతుంది. బహిరంగనే రాత్రులు లారీలు, మినీ వ్యాన్లు, ఆటోలలో రహస్య ప్రాంతాలకు తరిస్తున్నారు. అక్కడ నుంచి జిల్లాలను దాటిస్తున్నారు. నందిగామ రెవిన్యూ డివిజన్ పరిధిలోని ఏడు మండలాల పరిధిలో 310 రేషన్ దుకాణాలు ఉన్నాయి. వీటి పరిధిలో 1,62,634 రేషన్ కార్డులు ఉన్నాయి. వీటిలో 4,54,809 మందికి ప్రతినెల ఒక్కొక్కరికి ఐదు కేజీలు చొప్పున బియ్యం ప్రతినెలా సరఫరా చేస్తున్నారు. నందిగామ నుండి నందిగామ, చందర్లపాడు పెనుగంచిప్రోలు మండలాలకు, కంచికచర్ల నుండి కంచికచర్ల వీలుపాడు మండలాలకు, జగ్గయ్యపేట నుండి జగ్గయ్యపేట, వత్సవాయి, పెనుగంచిప్రోలు మండలాలకు బియ్యం సరఫరా చేస్తున్నారు. ప్రతి నెల ఒకటో తేదీ నుండి దుకాణాల్లో రేషన్ పంపిణీ చేస్తారు. నేరుగా కొన్ని దుకాణాల్లో కార్డుదారులకు కేజీకి పది రూపాయలు చొప్పున ఇచ్చి బియ్యం కొనుగోలు చేస్తున్నారు. ఇక్కడ నుంచి కేజీకి రూ.17లకు మండలాల వారీగా రేషన్ మాఫియా అమ్ముతున్నారు. అనంతరం అదే బియ్యాన్ని కేజీ రూ.25లకు ప్రధాన మాఫియాకు చేరవేస్తూ భారీగా అక్రమాలకు పాల్పడుతున్నారు.

సామ్‌సంగ్ నుంచి గెలాక్సీ ఎ17 5జీ విడుదల

ప్రజాశక్తి- విజయవాడ అర్బన్

అతిపెద్ద వినియోగదారు ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ సామ్‌సంగ్, తమ అత్యంత సరసమైన గెలాక్సీ ఏ సిరీస్ ఏఐ స్మార్ట్‌ఫోన్ గెలాక్సీ ఎ17 5జీని విడుదల చేసినట్లు సంస్థ ప్రతినిధి ఎస్.హరి ప్రసాద్ తెలిపారు. నగరంలోని శాంసంగ్ స్టోర్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేవలం 7.5 ఎంఎం మందం వద్ద, గెలాక్సీ ఎ17 5జీ దాని విభాగంలో అత్యంత సన్నని స్మార్ట్‌ఫోన్‌గా నిలిచిందని తెలిపారు. అధికంగా అమ్ము డవుతున్న సామ్‌సంగ్ స్మార్ట్‌ఫోన్‌లలో ఒకటైన గెలాక్సీ ఎ16 5జీ విజయంపై ఆధారపడి గెలాక్సీ ఎ17 5జీ నిర్మించబడిందని తెలిపారు. నీలం, బూడిద, నలుపు రంగుల్లో లభించే గెలాక్సీ ఎ17 5జీ రిటైల్ స్టోర్లు, సామ్‌సంగ్ ఎక్స్క్లూజివ్ స్టోర్లు, సామ్‌సంగ్ డాట్ కామ్, ఇతర ఆన్‌లైన్ ప్లేయర్‌లలో అందుబాటులో ఉంటుందని తెలిపారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం

పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...

మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218

విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.